స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 281 * హైద్రాబాదు 26—10—1963 శనివారం * 4 పేజీలు 7 నయాపైసలు

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

102226

**గోలకొండ పత్రిక చందా రేట్లు**

| | | |
|---|---|---|
| సంవత్సరానికి | రు. | 27-00 |
| అర్ధ సంవత్సరానికి | ,, | 14-00 |
| 3 నెలలకు | ,, | 7-00 |
| విడికాపీ | 7 | నయాపైసలు |
| ఆదివారం సంచిక | 10 | ,, |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

## చర్చలకు హాసన్-బెన్ బెల్లాల సమ్మతి

మరాకేష్, అక్టోబరు 25

లిబియాలోని ట్రిపోలీలో అల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లా ను కలుసడానికి మొరాకో రాజు హసన్ అంగీకరించాడనీ సరిహద్దు వివాద పరిశీలనకు ఆరు రాజ్యాల శిఖరాగ్ర సభకు కూడా అంగీకారమేననీ మొరాకో సమాచార మంత్రి ప్రకటించాడు. మొరాకో రాజును కలుసడానికి బెన్ బెల్లా కూడా సిద్ధముగా ఉన్నట్లు అల్జీర్స్‌లో కూడా ప్రకటించబడింది.

# పారిశుద్ధ్యంలో సికింద్రాబాదు నగరం బాగున్నదన్న శ్రీ మల్కాని

## చాకనాట్ రక్షణకు యువజనుల దీక్ష

### యుద్ధవిరమణ రేఖ దాటివస్తే పాకిస్తాన్‌పై చావుదెబ్బ తీయడానికి పదివేలమంది సిద్ధం

శ్రీనగర్, అక్టోబరు 25

కాశ్మీరు యుద్ధవిరమణ రేఖకీవలగా ఉన్న చాక్‌నాట్ గ్రామం తమదేనని పాకిస్తాన్ కీచులాటకు నాందివేస్తున్న ఈ తరుణంలో ఆ గ్రామం రక్షణకు జమ్మూ—కాశ్మీరు యువజన సమ్మేళనం సభ్యులు దాదాపు 10 వేలమంది కంకణం కట్టుకున్నారు.

నేడీఅంశాన్ని యువజన సమ్మేళనం కార్యదర్శి వెల్లడించారు మాతృభూమి పాత్రికేయ సమగ్రతను పరిరక్షించడానికి కాశ్మీరు తన విధ్యుక్త ధర్మాన్ని దేశభక్తి పూర్వకమయిన బాధ్యతల్ని తప్పక పాటిస్తుందని ఆతడు ప్రకటించాడు.

పాకిస్తాన్ ఒకవేళ యుద్ధవిరమణ రేఖదాటివచ్చినట్లయితే కాశ్మీరు యువజనులంతా ఒక్కటై నిలిచి చావుదెబ్బతీస్తారని పాకిస్తాన్ ప్రభుత్వానికి ఆయన తన ప్రకటనలో హెచ్చరిక చేశారు. పాకిస్తాన్ సేనలు యుద్ధవిరమణరేఖవద్ద సీమోల్లంఘనకు పూనుకుంటే కాపాడుకోడానికి ప్రదేశ్ యూనిట్లన్నీ కూడా వేలాది వాలంటీర్లను పంపగలవని కూడా ఆతడు స్పష్టపరిచాడు.

### కొండాయ పాలెంలో అగ్నిప్రమాదం

70 వేల దాకా ఆస్తినష్టం

హైదరాబాద్, అక్టో 25

నెల్లూరుకు మూడుమైళ్ళ దూరానగల కొండాయపాలెంలో వాణిజ్య పరిశ్రమల శాఖకు చెందిన వడ్రంగం విభాగపు ఉత్పత్తి శిక్షణ కేంద్రంలో అగ్నిప్రమాదం సంభవించి 70 వేలు విలువచేసే ఆస్తి ధ్వంసమైనట్లు నేడిక్కడికి వార్త చేరింది.

### రష్యానుండి 200 మిలియన్ల డోసుల మశూచి టీకా మందు

మాస్కో, అక్టోబరు 25

వచ్చేరెండు సంవత్సరాల్లోనూ భారతదేశంలో మశూచి వ్యాధి నిర్మూలనకు సహాయంగా 200 మిలియన్ డోసుల మశూచి టీకా మందును రష్యా సప్లయి చేయబోతున్నది. ఇప్పటికి ఈ ఉద్యమం నిమిత్తం భారతదేశానికి 250 మిలియన్ డోసుల మశూచిటీకామందు రష్యా పంపింది.

రష్యా ప్రభుత్వ అతిథిగా 14 దినాలు గడిపి స్వదేశానికి తైలుదేరబోతున్న భారతారోగ్య మంత్రిణి డా॥ సుశీలనయ్యరు ఈవేళ సోవియట్ ఆరోగ్య మంత్రి ఎస్. వి. కురషోవేను కలిసినప్పుడు ఈ మశూచి టీకామందు సప్లయిని గురించిన అంగీకారం ఖరిగింది.

శ్రీమతి నయ్యరు శ్రీ కురషోవ్‌ను భారత పర్యటన కాహ్వానించింది కూడా,

నగరంలోని ఫ్రీవర్క్స్ రచయితల సమావేశము ఆదివారం 27 వ తేదీ ఉదయం 9-30 గంటలకు శ్రీ అరిపిరాల విశ్వం ఇంట్లో (3-4-424, నారాయణగూడ) జరుగును.

బొంబాయిలో వికలాంగుల విద్యా సంఘం వారు నిర్వహిస్తున్న పాఠశాలకు చెందిన విద్యార్థి బృందం శిబిరం ఒకటి భారత స్కౌట్స్‌గైడ్స్ సహకారంతో హైదరాబాదులో ఈ యేడాది ఏర్పాటు చేశారు. అటువంటి పాఠశాల హైదరాబాదులో కూడా ఏర్పాటు చేయాలని తలపెడుతున్నట్లు బొంబాయి వికలాంగ విద్యా సంఘాధ్యక్షురాలు ఫాతిమా ఇస్మాయిల్ తెలిపారు వికలాంగ విద్యార్థి బృందానికి 21వ తేదీన రాజభవన్‌లో అల్పాహార విందు చేసినప్పటి చిత్రం

## హైద్రాబాదులో పాతమోస్తరుకు భిన్నంలేదని విమర్శ

### కార్పొరేషన్ అధికారులతో కేంద్ర పారిశుద్ధ్య వ్యవహారాల సలహా సంఘ సభ్యుల చర్చలు

హైదరాబాదు, అక్టోబరు 25

భారతదేశ నగరాలలో మురుగు పారిశుద్ధ్య వ్యవహారాలను పరిశీలించి కేంద్రానికి నివేదించేందుకు ఏర్పాటయిన సలహా సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. మల్కానీ ఈవేళ హైదరాబాదువచ్చి వెంటనే అనేక ప్రదేశాలలో పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద సికింద్రాబాదు అతి పరిశుభ్ర నగరంగా ఉందనీ హైదరాబాదు నగరం తాను నాల్గేండ్ల క్రితం చూసినప్పుడెలా ఉందో ఇప్పుడూ అంతగానే ఉందనీ శ్రీ మల్కానీ అభిప్రాయం వెల్లడించారు.

నగరానికి మంచినీటి సప్లయి, విద్యుచ్ఛక్తి సప్లయి బహిరంగ స్థలాలు అవసరమనీ నగర సౌందర్యాన్ని చెడగొట్టకుండా బృహత్పత్రాలికల్ని అమటు పరచాలనీ శ్రీ మల్కానీ నగరాధికారులతో ముచ్చటిస్తూ అన్నారు.

శ్రీ మల్కానీ రేపు కరీంనగరాదును సందర్శిస్తారు. కార్పొరేషన్ మెడికల్ ఆఫీసరు డా॥ ఎం. రామచంద్రన్, అడిషనల్ మెడికల్ ఆఫీసరు డా॥ గోవిందరామన్‌లు శ్రీ మల్కానీ వెంట నేడు నగరంలో పర్యటించారు.

శ్రీ మల్కానీ కమిటీ సభ్యులు ఈవేళ మేయరు శ్రీ బనారీలాల్ గుప్తను, స్థాయీసంఘాధ్యక్షుడు శ్రీ పి. బాలారాంను, ఆరోగ్య సంఘాధ్యక్షుడు బి. ఎం. రాజ్‌ను, కమీషనరు శ్రీ అజిత్‌సింగ్‌ను, అడిషనల్ కమీషనరు శ్రీ ధర్మరాజ్ మాధోరును కలిసి చర్చించారు. పాకీ వనివారల కాలనీల పరిస్థితుల్ని గురించి నగర పారిశుద్ధ్యాన్ని గురించి మల్కానీకమిటీ నేడు కార్పొరేషన్ అధికారులతో చర్చించింది.

ప్రతిఇంటికీ డ్రయినేజ్ కనెక్షన్ ఇప్పించేందుకు అందెలవారీ కార్యక్రమము చేపట్టాలని శ్రీ మల్కానీ కమీషనరును కోరారు. పది సీట్లుండే పబ్లిక్ పాయఖానాలు నిర్మించాలనీ వాటిని రోజుకు రెండు సార్లు శుభ్రపరచాలనీ ఇటువంటి వాటికై ఒక పాకీ పనివానిని విడిగా నియమించాలనీ కూడా శ్రీ మల్కానీ సూచించారు. పబ్లిక్ మూత్రశాలల విషయంలో కూడా చర్చిస్తూ ఆయన ఎక్కడా తనకు మహిళలకోసం ప్రత్యేక మూత్రశాలలు కనిపించలేదనీ ఈ లోపాన్ని వెంటనే తొలగించడానికి కార్పొరేషన్ పూనుకోవాలనీ తెలియజేశారు. నగరములో పాకీ పనివారికి గృహసౌకర్యాలు కల్పించడం జరుగలేదనీ స్వీపర్లకు ఇళ్లు ఇవ్వబడ్డాయనీ ఆయన వ్యక్తపరిచారు.

రాజమండ్రి, విజయవాడల్లో మాత్రం పాకీవారికై రెండేసిగదులు, వరండా, వంటిల్లు కలిగిఉండే ఇళ్ళ నిర్మాణానికి స్థలాలు కేటాయించబడినట్లు శ్రీ మల్కానీ హైదరాబాదు కార్పొరేషన్ అధికారుల దృష్టికి తెచ్చారు. ప్రతి పాకీ పనివానికి 700 అడుగుల భూమి ఉచితముగా నివ్వాల్సిందిగా ఆయన సూచించారు.

మున్సిపల్ మెడికలాఫీసరు శ్రీ మల్కానీ అడిగిన కొన్ని అంశాలకు జవాబిస్తూ 1961 జనాభా ప్రకారము జంటనగరాలల్లోనూ 1118553 మంది ఉన్నారనీ హైదరాబాదులో (931082 మంది) తలకు రోజుకు 30 గ్యాలన్లు, సికింద్రాబాదులో 40 గ్యాలన్ల నీరు లభిస్తున్నదనీ చెప్పారు. హైద్రాబాద్‌లో మురుగుపారుదల సౌకర్యము పూర్తిగా భూగర్భ పద్ధతినే ఉన్నదనీ సికింద్రాబాద్‌లో కొంతభాగమే అలా ఉన్నదనీ పాకీపనిచేసేవారిలో ఎక్కువమంది హరిజనులున్నారనీ కూడా ఆయన చెప్పారు.

హైదరాబాదులో లక్షా 60 వేల గృహాలుంటే 16 వేల గృహాలకే డ్రెయినేజ్ కనెక్షన్‌లు ఇవ్వబడినస్థితి సంతృప్తికరముగాలేదని శ్రీ మల్కానీ కార్పొరేటర్ల సమావేశంలో మాట్లాడుతూకూడా చెప్పారు. సుల్తాన్ షాహీవద్ద పాకీవారికై ఒక్కగది ఇళ్ళనిర్మాణం తలపెట్టిన విషయమాయన ప్రస్తావించి మనుష్యులు నివసించే ఇళ్ళుకట్టదలిచారా లేక పశువుల కొట్టాలు నిర్మించదలిచారాఅని మండలించి ఆ ప్రదేశం నగరానికేసిగ్గు చేటని విమర్శించారు.

## ఒకేవ్యక్తి అనేక పదవుల్ని నిర్వహించడం నిషేధించాలి

### కామరాజ్ పథకం విజయవంతం కావడానికి శాసనసభ్యుడు శ్రీ గున్నయ్య సూచన

హైదరాబాద్, అక్టో 25

సంస్థపటిష్ఠతకు కామరాజ్ పథకం అమలుజరుపుతున్న ఈ తరుణంలో సంస్థలో గుత్తాధికార పద్ధతిగాని అధికారం కేంద్రీకరణపద్ధతిగాని లేకుండా చేసేందుకు ఒకవ్యక్తి పలుబాధ్యతాధికారపదవులకు ఎన్నిక కాకుండా నిబంధనలు చాలనికూడా పార్వతీపురము తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు రాష్ట్రశాసన సభ్యులు శ్రీ పోతుల గున్నయ్య ఒక సూచనచేశారు.

గున్నయ్య గత 11 సంవత్సరములుగా శాసనసభ్యుడుగా ఉంటున్నారు. సంస్థ నిర్వహణ పటిష్ఠతకు అత్యంతముగా సుపకరించుటకు అనేకమంది ముఖ్యమంత్రులు, మంత్రివర్గ సభ్యులు తమంతటతాము పదవుల త్యజించారుగాని జిల్లా గ్రామస్థాయిలలో అనేక యితర చర్యలు తీసుకొనినచేగాని అగ్రశ్రేణిలో చేసిన త్యాగములు ఫలప్రదములుగావని శ్రీ గున్నయ్య తమ సూచనలో పేర్కొన్నారు.

ఒకేవ్యక్తి చాల పదవులను హస్తగతం చేసుకోవడాన్ని అరికట్టవలెను. ఒక విధానసభ్యుడులేక పార్లమెంటు సభ్యుడు ఒకేకాలమున జిల్లా కాంగ్రెసు సంఘము, జిల్లా సహకార పరపతి సంఘము, చక్కెర ఫ్యాక్టరీల అధధ్యక్షుని గాను, పురపాలకసంఘము అధ్యక్షుడ గను ఉండుట పరిపాటి. ఇట్టి అధికార కేంద్రీకరణ చాల చెడు పరిణామములకు దారితీయును. ఒకేవ్యక్తి అన్నిపనులను సక్రమముగా నిర్వహించుట కష్టము. ఈ పద్ధతి అధికార దుర్వినియోగమునకు అవకాశం తల్గించుచున్నది. దీనిమూలమున కాంగ్రెసు ఖ్యాతి దెబ్బతినుచున్నది. పదవులను గుత్తకు తీసుకొనే ఈ పద్ధతి విద్వేషము, అసూయ, ప్రతిస్పర్ధలకు ఆలవాలమై తుదకు కాంగ్రెసు సంస్థను బలహీనపరుచును. ఇట్టి పరిస్థితులలో, ఈ పద్ధతుల వల్ల యువకులకు అవకాశము లభించుట లేదు. అందువలన కాంగ్రెసు సంస్థకు చెందిన యే వ్యక్తిగాని ఒక దానికన్న హెచ్చు పదవులను అంగీకరించుటను నిషేధింపవలెనని కోరుచున్నాను అట్టిచర్యయే కామరాజ్ పథకము ఫలప్రదముగ అమలు జరుపుటకు దోహదమిచ్చునని భావిస్తున్నాను. అని ఆయన తెలియజేశారు.

శ్రీ గున్నయ్య తమ సూచనను భారత ప్రధాని శ్రీ నెహ్రూకు, శ్రీ కామరాజ్, శ్రీ లాల్ బహద్దరు, శ్రీ మొరార్జీ శ్రీ పాటిల్, శ్రీ పట్నాయకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, పి సి సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య శ్రీ జగజీవన్ రాం, శ్రీ గోపాలరెడ్డిగార్లకు కూడా పంపారు.

## విద్యార్థినులలో క్రమశిక్షణ

### విద్యార్థులకన్నా ఉన్నత స్థాయిలో ఉన్నదని పరిశోధనవల్ల వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 25

విద్యార్థులకన్నా విద్యార్థినులలోనే క్రమశిక్షణ ఉన్నత స్థాయినున్నదని "పోస్టు గ్రాజ్యుయేట్ విద్యార్థుల ప్రవర్తన" అనుశీర్షికపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మానసిక శాస్త్రోపన్యాసకులు శ్రీ యన్. యాదగిరి రెడ్డి జరిపిన పరిశోధన ద్వారా వెల్లడియైనది. పరిశోధనా ఫలితములను యిటీవల వై. ఎం. సి. ఏ. నారాయణ గూడలో ఎజ్యుకేషనల్ రిసర్చ్ సొసైటీ ఆధ్వర్యాన జరిగిన సభయందు శ్రీ యాదగిరిరెడ్డి నివేదించారు. కాలేజ్ ఆఫ్ ఎజ్యుకేషన్ ప్రిన్సిపల్ శ్రీమతి జొహరాబేగం అధ్యక్షత వహించారు. విద్యార్థినుల క్రమశిక్షణలో అధికత్వకు కారణాలు సాంస్కృతిక సాంప్రదాయాల పాటింపు, తల్లిదండ్రుల ప్రభావము, సంఘములోని నియమాలు, విద్యార్థి జీవితమందు విద్యార్థులతో మిక్కిలి పరిమితమైన సాంఘిక సంబంధాలు కలిగియుండడం ప్రధాన కారణాలుగా పేర్కొనబడినవి. అయితే విద్యార్థుల మంచి ప్రవర్తనకు దోహదమగుచున్న ప్రధాన కారణము తాము విద్యార్థినులతో సరిగ ప్రవర్తించకపోతే యూనివర్సిటి అధికారులు నిర్దాక్షిణ్యంగా తమపై చర్యతీసికొంటారనే లోపలి భయమే. పోస్టు గ్రాజ్యుయేట్లు ముఖాముఖి నాయకత్వము వహించారు. వెనుకనుండియే యితరులద్వారా ఆందోళన కలుగచేస్తారు. దీనికారణము "ఇంటర్నల్ ఎగ్జామినర్స్"వల్ల భయమేయని పరిశోధన ద్వారా వెల్లడిఅయినది. పరిశోధనఉస్మానియా విశ్వవిద్యాలయములోని 400 పోస్టు గ్రాజ్యుయేట్లకు పరిమితమైనది.

"సైన్సు బోధన"కన్న ఆర్ట్సు బోధనయే సంక్రుప్తికరం శ్రీ యాదగిరిరెడ్డి పరిశోధన ద్వారా వెల్లడైన మరియొక అంశ మేమనగా సైన్సును బోధించే ఉపన్యాసకుల బోధనా స్థాయి విద్యార్థులకు సంతృప్తి కలిగించలేదని ఇందుకు భిన్నముగా "ఆర్ట్స్" విద్యార్థులు తమ ఉపన్యాసకుల బోధనను హర్షించారు. సహప్రణాళికా కార్యక్రమాల్లో సైన్సు విద్యార్థులకన్నా "ఆర్ట్స్" విద్యార్థులేక్కువ సంఖ్యలో పాల్గొనుచుండుటకు కారణము వీరికి దొరుకుచున్న ఎక్కువ విరామ కాలమే అని తేలింది. సైన్సు విద్యార్థులకు ఊపిరిసలుపని లేబరేటరీ పని ఉన్నది. కాని క్రమశిక్షణలో "ఆర్ట్స్" విద్యార్థులకన్న సైన్సు సాంకేతిక విషయాల విద్యార్థులే చాలా మేలని యు. "ఆర్ట్స్" విద్యార్థులు సాధారణంగా మూడవ టర్మునుండే తమ చదువు "సీరియస్"గా ప్రారంభిస్తారని కూడ పరిశోధన వెల్లడిచేసింది. పోస్టు గ్రాజ్యుయేట్ విద్యార్థులందరు జీవిత ప్రయోజనాలకు ప్రస్తుత విద్యా పద్ధతి యెంతమాత్రము పనికిరాదని ఏకగ్రీవంగా అభిప్రాయం వెలిబుచ్చారు.

### విద్యార్థి సంఘముల ఎన్నికలకు రాజకీయ ప్రాతిపదిక

ప్రస్తుతం విద్యార్థి యూనియనుల మధ్యగల ప్రాతిపదికపై జరుగుచున్న ఎన్నికలు సంఘ జీవితాన్ని కలుషితం చేస్తున్నాయని, యింతకన్న యేదో రాజకీయ సిద్ధాంతంపైన నేవిద్యార్థులు ఎన్నికలను నిర్వహిస్తే, కులమత దృష్టి తొలగిపోగలదని మానసిక శాస్త్ర నిర్వాహకులు డాక్టరు పరమేశ్వరన్ సూచించారు. ప్లాట్ ఫారాలపై విద్యార్థులు నైతిక సాంఘిక ఆదర్శాలపై గంభీరోపన్యాసములు చేస్తుంటారు కాని ఆచరణలో దీనికి వ్యతిరేకముగా ఉన్నదనియు తాను విశ్వవిద్యాలయంలోని హాస్టలు విద్యార్థుల అభిప్రాయాలు కనుగొనగా ప్రతి విద్యార్థి తన కులంలోని వధువునే స్వీకరించుటవలన ఎక్కువ కట్నం దొరకగలదను అభిప్రాయం గాఢంగా ఉన్నదని తెలియుచున్నదని డాక్టరు పరమేశ్వరన్ వెల్లడిచేశారు. హాస్టలులో పట్టణ విద్యార్థులకన్న గ్రామీణ విద్యార్థులే యెక్కువ సంఖ్యలోనున్నారన్నారు. కాలేజ్ ఆఫ్ ఎజ్యుకేషన్‌లో రీడరు ప్రొఫెసరు కె. వేదాంతాచారి, "హ్యూమానిటిస్"లో యెక్కువ "ఫీల్డువర్కు" ఉండాలని వక్కాణించారు. ఎజ్యుకేషనల్ రీసర్చు సొసైటి కార్యదర్శి డాక్టరు వి. రుక్మారావు కృతజ్ఞతలర్పించారు.

టాండన్ స్వర్ణపతకం సికింద్రాబాదు శ్రీ కృష్ణా కాఫీవర్క్సువారి సర్ణపతకము బహుమానాలు ఇవ్వబడుతాయి. ద్వితీయ: శ్రీ శ్రీరాం ఖటోరే నం. 247, నాందేడ రు. 30 విలువచేసే గ్రంథాల బహుమానం పొందుతారు. తృతీయ: శ్రీ ధోండి భానీలావర్ నం. 187 నిజామాబాద్.

## రాజ్యాంగమే లేని పాకిస్తాన్ ప్రజాస్వామ్యపద్ధతిఏమెరుగును?

### భారత ప్రభుత్వ జవాబు పత్రం: పాక్ హైకమీషన్‌వారు దాన్ని తిరిగి తెచ్చి విదేశాంగశాఖలో వదిలివెళ్లారట

న్యూఢిల్లీ, అక్టో 25

కాశ్మీరునుండి ముస్లింలను భారతాధికారులు వెళ్ళగొడుతున్నారనీ, యుద్ధవిరమణరేఖకు ఈవలఉన్న చాక్‌నాట్ గ్రామం తమదేనని పాకిస్తాన్ అక్టోబరు 18 న పంపిన ప్రశ్నాంశాలను భారత ప్రభుత్వం నిరాకరిస్తూ నేడు జవాబు పత్రం పంపింది. పాకిస్తాన్ ఆరోపణలు, క్లెయిములూ దురుద్దేశాలతో కూడినవనీ పూర్తిగా నిరాధారాలనీ భారత ప్రభుత్వం జవాబులో స్పష్టపరిచింది.

భారత ప్రభుత్వ జవాబుపత్రం ఈవేళ ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషన్ కార్యాలయానికి అందజేయబడింది. అయితే ఆ జవాబు పత్రంలోపాకిస్తాన్ రాజ్యాంగానికి అపఖ్యాతితెచ్చేవిరుద్ధపు వ్రాతలు ఉన్నాయని పేర్కొంటూ ఆ జవాబుపత్రం ఆమోదయోగ్యం కాదని పాక్ హైకమీషన్ తిప్పి పంపింది. కాని ఆ పత్రాన్ని పాక్ అధికారులు కేంద్ర ప్రభుత్వ విదేశాంగశాఖ కార్యాలయం రిసెప్షనిస్టు బల్లమీద వదిలిపోయారు. ఇది నియమవిరుద్ధమనీ అమర్యాదాకరమనీఏ పత్రికైనా అధికారులను కలిసి అందజేయడం పద్ధతి అనీ అభిజ్ఞవర్గాలు ఈచర్యపై వ్యాఖ్యానిస్తున్నాయి.

తెలియనితనం కావచ్చు!

కాశ్మీర్ ప్రధానినిముఖ్యమంత్రిగా సదరెరియాసత్‌ను గవర్నరుగా పేర్కొనడం కాశ్మీర్‌ను ప్లెబిసైట్ జరుపకుండా సమితి తీర్మానానికి విరుద్ధంగా భారతదేశంలోకలిపి వేసుకొనే ఎత్తుగడ అని ఆరోపించినందుకు జవాబిస్తూ భారత ప్రభుత్వం జమ్ము - కాశ్మీర్ రాజ్యాంగాన్నిబట్టిగాని, భారత రాజ్యాంగాన్ని బట్టిగాని బక్షీ గులాం మహ్మద్ తానేమిచేసినదీ స్పష్టపరిచే హక్కుచట్టరీత్యా రాజ్యాంగరీత్యా ఉన్నదని పేర్కొన్నది. పాకిస్తాన్‌కు రాజ్యాంగమంటూ లేకపోవడంవల్ల కావచ్చు సాధారణంగా ప్రజాస్వామ్య దేశంలో జరిగే పద్ధతులు అర్థం కాలేదేమోనని జవాబులో ఉంది. కాశ్మీర్ భారతదేశంలోఒకరాష్ట్రమే. అందులో కొంతభాగాన్ని దురాక్రమణతో స్వాధీనంచేసుకున్నంత మాత్రాన పాకిస్తాన్‌కు హక్కేర్పడినట్లుకాదని కూడా భారత ప్రభుత్వం జవాబిచ్చింది. సమితికి తెలియకుండానే భారత భూభాగానికి చెందిన 2 వేల చదరపుమైళ్లు పైనాకు ధారాదత్తం చేయడమే విరుద్ధచర్య అనికూడా తెలుపబడింది.

మొగుణ్ణికొట్టి మొగసాలకెక్కినట్లు....

కాశ్మీరునుండి ముస్లింలను వెళ్ళగొడుతున్నారన్న ఆరోపణ పూర్తి నిరాధారమంటూ కలకత్తా చర్చల సమయంలో పాక్ విదేశాంగమంత్రి భూటో యే స్వయంగా పాక్ ఆక్రమిత కాశ్మీరుప్రాంతములో ఒక్క హిందూ కుటుంబంకూడా లేదనిచెప్పి ఉండికూడా ఇప్పుడు అత్యధిక ముస్లిం జనాభా ఉంటున్న కాశ్మీరుప్రాంతము మీద ఇలాంటి ఆరోపణచేయడం కేవలము దురుద్దేశపూర్వకమేనని జవాబులో స్పష్టపరుపబడింది,

ఇలాగే చాక్‌నాట్ గ్రామం తమదేనన్న పాక్ క్లెయింకూడా నిరాకరించబడింది.

## తమిళనాడు వేర్పాటు డిమాండు ఉపసంహరణ

### ద్రవిడ మున్నేట్ర కజగం ప్రధాన కార్యదర్శి శ్రీ అన్నాదురై ప్రకటన

మద్రాసు, అక్టో 25

భారత రాజ్యాంగపు 15వ సవరణ చట్టం ప్రకారం అమలు పరచబడే నిషేధాజ్ఞల ననుసరించి తమిళనాడు మిగతా దేశంనుండి విడిగా స్వతంత్రంగా వ్యవహరించాలన్న తమ డిమాండును వదులుకోడానికి ద్రవిడమున్నేట్ర కజగం నిర్ణయించినట్లు దాని ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడిక్కడ తెలిపారు. రాజ్యాంగబద్ధంగా ఒక పార్లమెంటరీ పార్టీవలె కజగం వ్యవహరించదలిచినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లాయన చెప్పారు.

కజగం నిర్ణయం ప్రకారం పార్టీ నియమావళిని సవరించేదుకుగాను తాను వచ్చే రెండు మూడుదినాల్లోనే కార్యకర్తలతో సమాలోచిస్తానని ఆయన పేర్కొన్నారు.

కజగం భవిష్యత్తును దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొనే ఈనిర్ణయానికొనబడినట్లుకూడ శ్రీఅన్నాదురై తెలిపారు.

కజగం తలపెట్టిన హిందీ వ్యతిరేక కార్యక్రమం మాత్రం అమలుకున్న ప్రకారం సాగుతుందని శ్రీ అన్నాదురై అన్నారు. నవంబరు 17 నుండి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలముందు పికెటింగ్‌తోపాటు ప్రధాన కేంద్రాలలో అధికారభాషకు చెందిన రాజ్యాంగపు 17 వ నిబంధనను తగులపెట్టడానికి కజగం పూనుకోబోతున్నది.

### దబీర్పురాలో లాఠీలతో కొట్లాట

హైదరాబాద్, అక్టో 25

దబీర్పురాలో ఒక హోటల్ ముందు సయ్యద్ బీన్ అలీ, సిద్దిక్ అహమద్ అను ఇరువురు లాఠీలతో కొట్టుకున్నారు. ఇరువుర్నీ ఆసుపత్రిలో చేర్చారు. సిద్దిక్ అహ్మద్ స్థితి ఆందోళనకరముగా ఉంది. పోలీసులు సయ్యద్ బీన్ అలీని అరెస్టుచేశారు.

### హిందీ విద్వాన్ మెరిట్ జాబితా

నిజామాబాదుకు అగ్రస్థానం

హైదరాబాదు, అక్టో 25

హైద్రాబాద్ హిందీ ప్రచారసభవారు ఆగస్టులోజరిపిన హిందీవిద్వాన్ పరీక్షలో మెరిట్ జాబితాఇది:

ప్రథమ శ్రీ శివనారాయణవ్యాస్ నం. 178, నిజామాబాద్, రాజ్కి

## 24వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైద్రాబాద్

*1964 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు*

### టెండర్ నోటీస్

రాబోవు ఎగ్జిబిషన్‌కు ప్రవేశపు మరియు ఇతర టికెట్ల ముద్రణకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు పంపుటకు ఆఖరి తేది 8-11-63 శుక్రవారం సా॥ 5-0 గం, అట్టి వాటిని అదేరోజు సా॥ 6-0 గంటలకు తెరువబడును.

టికెట్ల స్పెసిమన్ మరియు సైజు, సంఖ్య, నిబంధనలు మొదలగు వాటి వివరములను ఎగ్జిబిషన్ సొసైటి కార్యాలయం, ముకరంజాహిరోడ్ హైద్రాబాద్ ఫోన్: 41553 నుండి పొందవచ్చును.

## సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి

హైదరాబాద్, అక్టో 25

1963 సెప్టెంబరులో సింగరేణి బొగ్గు గనులలో 290097.9 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినది. గత సంవత్సరము సెప్టెంబరు నెలలో ఈ బొగ్గు గనులందు జరిగిన ఉత్పత్తి 278806.1.

## జీవశాస్త్ర కేంద్ర సలహా మండలి

రెండు స్థాయీ సంఘాల ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టో 25

జీవశాస్త్ర కేంద్ర సలహా మండలి యిక్కడ సమావేశమై రెండు స్థాయీ సంఘాలను, జీవశాస్త్రానికొకటి, జంతుశాస్త్రానికొకటి, ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ రెండు శాస్త్రీయ రంగాలలోనూ కృషిచేస్తున్న వివిధ సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచడం, ప్రభుత్వ సంస్థలూ, విశ్వవిద్యాలయాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, భారత వృక్షశాస్త్ర సర్వేశాఖ, జంతుశాస్త్ర సర్వేశాఖలు నిర్వహిస్తున్న పరిశోధనలను గురించి సూచనలూ, సలహాలూ యివ్వడము-యివీ యీ స్థాయీ సంఘాల విధులు. ఈ సంఘాలు మామూలుగా సంవత్సరానికి రెండు సార్లు సమావేశమవుతాయి.

జీవశాస్త్ర కేంద్ర సలహా మండలి అధ్యక్షులైన శాస్త్ర పరిశోధనల సాంస్కృతిక వ్యవహారాల కేంద్ర మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

డాక్టరేట్ పట్టా మంజూరు చేసేందుకు భారత వృక్షశాస్త్ర సర్వేశాఖను భారత జంతుశాస్త్ర సర్వే శాఖను శిక్షణ సంస్థలుగా భారత విశ్వవిద్యాలయాలు వరిగణించే విషయమై ఆ రెండు శాఖలూ సూటిగా వివిధ విశ్వవిద్యాలయాలతో సంప్రదింపులు జరపాలని యీ మండలి సిఫార్సు చేసింది. శాస్త్ర పరిశోధనల సాంకేతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ యీ విషయాన్ని గురించి విశ్వవిద్యాలయ గ్రాంటుల సంస్థతో చర్చ జరుపుతోందని ప్రొఫెసర్ కబీర్ తెలియజేశారు.

## కిరాయకు లభించును

మచిలీకమాన్ వద్ద షెరాన్ హోటల్‌కు ఆనుకొనియున్న ఇల్లు నెం. 22-6-277/1 విద్యుత్, నల్లా, డ్రైనేజి మొదలగు అధునాతన సౌకర్యములతో 15 గదులు కలిగియున్న పెద్ద భవనము దీనిని 3 భాగములుగా చేసుకోవచ్చును. వ్యాపార కేంద్రమున గలదు.

పైన పేర్కొనబడిన అడ్రసునందు యజమానితో సంప్రదించండి.


నేడే చూడండి :

ప్రసాద్ ఆర్ట్స్ వారిచే

పునర్జన్మ

దీపక్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30.

31 వ..... వారం.....!
రీగల్
2, 6, మరియు 9-45
లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

31వ వారం: రాజరాజేశ్వర్ —వరంగల్
4వ వారం: నాగేశ్వర్ —కొత్తగూడెం
3వ వారం: భారత్ —కరీంనగర్
2వ వారం: శ్రీకృష్ణా —సూర్యాపేట
మరియు: సిటీ (రిపోపేజెడ్)—రాయచూర్
—శ్రమియా విడుదల.

అదనపు ఆకర్షణ :
ఎన్నడూ కనివినీ ఎరుగని
ఫిలిమ్ స్టార్ ఉత్సవం
ప్రత్యేక కార్యక్రమంతో
అశోక్ - హైదరాబాద్
సుభాష్ దేశాయ్ సమర్పించు:

బ్లఫ్ మాస్టర్

శా: షమ్షీకపూర్, సైరాబాను, లలితాపావర్, ప్రాణ్.
ఆటలు: 3-00, 6-15, 9-30
మరియు
శారద- నాందేడ్
తదుపరి మార్పు :
చంద్రకాంత్ - రాయచూర్
—రమేశ్ ఫిలిమ్స్ విడుదల



# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

26 అక్టోబరు 1963
శని వారము


శోభకృత్ నామ సం॥ కార్తిక శు॥ అష్టమి ఉ-11-9 శ్రవణం రా 3-6 ఉ వ 6-22 మొ: 8-2 వరకు
(శాలివాహన శకము: 4-8-1885)
26-10-1963 శని వారము

"జలపవనాంబర వసుధా
నల సమ వీర్యుండగు
పుత్త్రునాకొసఁ గంగా
వలయు ననుడు నిచ్చితి
నని పలికిచనియె నమ్మహా కృపా మూర్తి
నృపా."

—భారతము (శాంతి)

## విద్యార్థులు-సమ్మెలు

—(o)—

ఈమధ్య విద్యార్థుల సమ్మెలు తరచుగా జరుగుచున్న వార్తలు పత్రికలలో ప్రకటితమగుచున్నవి. చీటికి మాటికి జరుగుచున్న యీ సమ్మెలు దేశ శ్రేయస్సుకు ప్రతిబంధకమైనవి. ఈ సమ్మెల వెనుక యేవో రాజకీయాలు పనిచేయుచున్నవని గూడ ఊహించుటకు కారణాలు కనుపించుచున్నవి. విద్యార్థులు రాజకీయ పార్టీల ప్రాతిపదిక మీద కక్షులుగా చీలిపోవుట విద్యార్థి భవిష్యత్తుకు గాని, దేశాభివృద్ధికి గాని అనుగుణమైన పరిణామము కాదు. రాజకీయ అభిప్రాయాలు వేరు, రాజకీయ పార్టీల ప్రచారము వేరు అని విద్యార్థులు, వారి నాయకులు గుర్తించ వలసిన అవశ్యకత కలదు. అప్రధానమైన కారణాలను పురస్కరించుకొని యేవో శక్తుల ప్రేరణ వలన సమ్మెకు దిగు మనస్తత్వమును విద్యార్థి ప్రపంచము వదలించుకొనవలసి యుండును.

ఇటీవల హైదరాబాద్ నగరానికి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి గారు విచ్చేసినపుడు ఉస్మానియా విశ్వవిద్యాలయ పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఘానికి ప్రారంభోత్సవము గావించియుండిరి. పోస్టుగ్రాడ్యుయేటు విద్యార్థులు తమ బాధ్యతలను గుర్తించ గలిగిన యువకులు. అందుచేత వారి సమావేశమున ప్రసంగించునపుడు పెద్ద మనుషులు యెవరైనప్పటికిని విద్యార్థి ఉద్యమములో కనబడుచున్న అవాంఛనీయమైన పరిణామాలను గురించి హెచ్చరించుట సహజమైన సంగతి. నిజానికి దేశము లో యీ నాడు విద్యార్థి ఆందోళనలను గురించి విద్యావేత్తలలో అసంతృప్తి ప్రబలుచున్నది. క్రమశిక్షణ, అధ్యయనము, శారీరక మానసిక శక్తుల వికాసములకు పాటుపడవలసిన విద్యార్థులు తమ కాలమును; శక్తిని అనవసరమైన విషయాల మీద వ్యర్థముచేయుట సంభావ్యము కాజాలదని విజ్ఞులందరును గుర్తించుచున్నారు. కావుననే శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి తమ ప్రసంగములో విద్యార్థులు కావించుచున్న సమ్మెలను గూర్చి ప్రస్తావించి సమ్మెల వలన ఉత్పన్నమగు నష్టాలను పేర్కొని విద్యార్థులు యీ ఆయుధమును ఉపయోగించగూడదని హెచ్చరించినారు. ఈ హెచ్చరిక మిక్కిలి సముచితమైనది.

విద్యార్థులు కొన్ని సమస్యలను యెదుర్కొన వలసిన సంఘటనలు అప్పుడప్పుడు జరుగుచుండును. కాని యీ సమస్యల పరిష్కారానికి సమ్మె అను ఆయుధమును ప్రయోగించుట యెంత మాత్రమును సమంజసము కాజాలదు. ఈమధ్య అలహాబాద్ విశ్వవిద్యాలయములో జరిగిన సంఘటనలు, యింతకుముందు కొన్ని సంవత్సరాలలో వివిధ విశ్వవిద్యాలయాలలో జరిగిన సంఘటనలు భావి భారత పౌరులుగా తమ వ్యక్తిత్వాలను వికసింపచేసుకొన వలసిన విద్యార్థులకు తగినవి కావు. సమ్మెలు సాధారణముగా రాజకీయ ప్రభావాలకు లోనగుచున్నట్లు చెప్పబడుచున్నది యువకులైన విద్యార్థులు రాజకీయాలకు దూరముగా నుండవలసిన పనిలేదు. కాని రాజకీయ పక్షాల కార్యకర్తలుగా, రాజకీయ నాయకుల వందిమాగధులుగా వ్యవహరించుట సముచితము కాజాలదు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో జరుగుచున్న సంఘటనలను, పరిణామాలను పరిశీలించి రాజకీయ విజ్ఞానమును సంపాదించి, అభిప్రాయాలను రూపొందించుకొనుట వరకే విద్యార్థుల రాజకీయాలు పరిమితమై యుండుట కాగుండ గలదు.

## గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

వేములవాడ అక్టో 25

పంచాయతీ సమితి వేములవాడ లోని వట్టెం గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణశిబిరము ఒకటి ఏర్పాటు చేయనైనది. 15వ అక్టోబరుకు ప్రారంభించిన ఈ మూడు దినముల శిబిరము వ్యవసాయము, పశుపోషణ మొదలగు విషయములపై (45) గ్రామస్థులకు శిక్షణ ఇవ్వనైనది. ఈ శిబిరమును శ్రీ వై. హనుమంతరావు, సమితి ప్రసిడెంటు గారు ప్రారంభము చేసిరి. పిల్లలు ప్రదర్శించిన చిరుతల రామాయణము, ఆటల పోటీలు, నూలువడకు పోటీ, శిశు ప్రదర్శనము మున్నగు కార్యక్రమములు కూడా బాగుగా నడిచెను. మూడవ రోజు పోటీలలో నెగ్గిన వారికి బహుమతు లివ్వబడెను. ఖాదీ కార్యాలయము తరఫున అంబర్ చర్ఖా ప్రదర్శనము కూడా పెట్టబడెను.

## మాస్కో ఒప్పందంపట్ల చైనా వైఖరిపై యుగోస్లావియా దాడి

సమైక్యరాజ్యసమితి, అక్టో 25

మాస్కో అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందం "మోసం" అని వర్ణిస్తూ తిరస్కరిస్తున్నందుకు యుగోస్లావియా కమ్యూనిస్టు చైనా తీవ్రముగా దాడిచేసింది. అట్టి ఒప్పందంపై పెకింగ్, ప్యారిస్ రెండూ ఆమోదించి సంతకాలు చేయాలని కోరినది.

యుగోస్లావియా ప్రతినిధి మిసో నిన్న ఇక్కడ రాజకీయ సంఘ సమావేశంలో మాట్లాడుతూ అట్టిఒప్పందం అంతర్జాతీయ జీవిత విధానంలో సత్ఫలితాలు సాధించగలదన్న భావన వ్యక్తపర్చారు.

మాస్కో ఒప్పందంపై సంతకాలు చేయవలసిందిగా ఈ రాజకీయ సంఘం అన్ని రాజ్యాలను సత్వరమే కోరుతూ ఒక తీర్మానము చేయగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోలేపల్లిలో జాతీయ సమైక్యతా దినం

మహబూబ్‌నగర్, అక్టో 25

మహబూబ్‌నగర్ తాలూకా పోలేపల్లి గ్రామంలో తేది 20-10-63నాడు ఉదయం 9 గం॥ లకు జాతీయ త్రివర్ణ పతాకము ఎగురవేయబడెను. తదుపరి 9 గంటల 15 నిమిషములకు శ్రీ జె. రఘునందన్ రెడ్డిగారి అధ్యక్షతన శ్రీ ఉద్గుల పెంటయ్య దళపతిగారు అత్యవసర పరిస్థితి గురించి ఉపన్యసించిరి. మరియు శ్రీ కె. నారాయణరెడ్డి ఉపసర్పంచుగారు గ్రామ క్షేమమును గురించి ఉపన్యసించిరి. మరియు శ్రీ ఎస్. రామచంద్రయ్య పంచాయతి సభ్యుడుగారు ఐకమత్యమును గురించి ఉపన్యసించిరి. శ్రీ వి. నాగులు గౌడు పంచాయతి సభ్యుడుగారు దేశ పరిస్థితిని గురించి ఉపన్యసించిరి. తదుపరి ఉద్గుల పెంటయ్య దళపతిగారు వందన సమర్పణచేశారు.

# భారత పరిశ్రమలకు జపాన్ యంత్ర సామగ్రి

టోకియో, అక్టో 25

మూడవ ప్రణాళికకు జపాన్ ఇస్తున్న 28400 మిలియనుల సహాయాన్ని వాడుకునే విషయమై ఇండియా - జపాన్‌లు ఒక అంగీకారానికి వచ్చాయి.

జపాన్ ఇచ్చే ఈ ద్రవ్య సహాయంతో గోరఖపూర్‌లో ఎరువులఫ్యాక్టరీ దుర్గాపూరులో అలాయ్ మరియు యంత్రముల తయారీకై వాడేఇనుము ఉత్పత్తిచేయు ఫ్యాక్టరీ ఏర్పరచబడుతుంది. ఇంకా భారత దేశపు ఇతర ప్రాజెక్టులకై జపాన్ నుండి యంత్ర సామగ్రి తెప్పించుకొనబడుతుంది.

జపాన్ ఇస్తున్న ఋణాన్ని మొత్తం 15 ఏండ్లలోగా తీర్చాలి. వడ్డీ 5.75 శాతం ఉంటుంది.

## రక్షణశాఖ శాస్త్ర పరిశోధనా రంగం ప్రగతి

రక్షణ పరిశోధనా, అభివృద్ధి విషయాల సమితి సమావేశంలో సమీక్ష

న్యూఢిల్లీ, అక్టో 25

రక్షణ పరిశోధనలూ, అభివృద్ధి విషయాల సమితి యిక్కడ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ అధ్యక్షత క్రింద సమావేశమై ఆయుధాలూ, ప్రేలుడు పదార్థాలూ, ఎలక్ట్రానిక్సు రంగాలలో పరిశోధనా, అభివృద్ధి ప్రాజెక్టులు సాధించిన ప్రగతిని సమీక్షించింది.

ఈసమావేశానికి హాజరైన వారిలో కొందరు:

శ్రీ కొత్త రఘురామయ్య, రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి (ఉపాధ్యక్షులు), శ్రీ పి.వి.ఆర్. రావు, రక్షణ మంత్రిత్వశాఖ కార్యదర్శి, వైస్ అడ్మిరల్ బి.ఎస్. సోమన్, నౌకాదళ సిబ్బంది ప్రధాని, ఎయిర్ మార్షల్ ఎ. ఎమ్. ఇంజినీర్, వైమానికదళ సిబ్బంది ప్రధాని; లెఫ్టినెంట్ జనరల్, ఎమ్. ఎస్. వాడిలియా, సైనికదళ సిబ్బంది ఉప ప్రధాని, డాక్టర్ ఎస్. హుస్సేన్ జహీర్, శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా సమితి డైరెక్టరు జనరలు, శ్రీ ఎమ్.కె. హరిహరన్, ఆర్థిక సలహాదారు (రక్షణశాఖ).

వచ్చే సంవత్సరపు బడ్జెటు అంచనాలను కూడా ఈ సమితి పరిశీలించింది.

రక్షణ పరిశోధనల, అభివృద్ధి సమితి సమితి 1962లో ఏర్పాటు చేయబడిన విషయం పాఠకులకు విదితమే.

## కరీంనగర్‌లో సమైక్యతా దినం

కరీంనగర్, అక్టో 25

కరీంనగర్‌లో అక్టోబరు 14 నుండి 20 వరకు "జాతీయ సమైక్యతాదినం" సముచితరీత్యా జరిగినది. ఈ ఉత్సవాల మొదటి రోజున జిల్లా సమాచార కేంద్రం రక్షణ యత్నాలకు సంబంధించిన "బుర్రకథ" కార్యక్రమం నిర్వహించినది.

తాజా సమాచారాన్ని తెలియజేసే విధంగా ఈ కేంద్రం అలాకావించబడింది.

ఆవారంలో ఈకేంద్రాన్ని దాదాపు 1547 మంది సందర్శించారు.

అక్టోబరు 19న మున్సిపల్ గ్రౌండ్సులో బహిరంగసభ జరిగినది. కరీంనగరు కలెక్టరు శ్రీ జి.హెచ్.అన్వారీ అధ్యక్షత వహించారు. ఈ సభకు హాజరైన వారిచేత సమైక్యతా ప్రతిజ్ఞా స్వీకారం చేయించారు.

దేశార్థిక, సైనికశక్తిని పటిష్టము చేయడానికిగాను అత్యధిక ప్రజలు సైన్యంలో చేరవలసిన అవశ్యకతను కలెక్టరు ప్రజలకు తెలియ జేశారు.

కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఐ.వి. చలపతిరావు, నగర మున్సిపాల్టీ అధ్యక్షులు శ్రీ కె. జఫీరొద్దీన్, శాసన సభ్యుడు శ్రీ రాం గోపాలరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె.వి. నరసింగ్ రావు, నుస్తులాపూరు సమితి అధ్యక్షుడు శ్రీ ముకుందారెడ్డి కూడా ఈసందర్భంలో ప్రసంగించారు.

## టిబెట్ పట్ల పెకింగ్-ఫార్మోసా విరుద్ధ వైఖరులు

శ్రీ యం. ఆర్. మసాని వెల్లడి

తాయ్‌పీ, అక్టో 25

టిబెట్ మరియు భారత సరిహద్దుకు సంబంధించి పెకింగ్‌కు మరియు ఫార్మోసాకు వేర్వేరు అభిప్రాయాలున్నాయనీ స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఆర్. మసానీ ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

## నేపాల్‌కు రష్యా నుండి అధికంగా ఆర్థిక సహాయం

మాస్కో, అక్టో 25

చైనా నుండి పొందుతున్న సహాయము కన్నా అత్యధికముగా సోవియటు యూనియన్ నుండి ఆర్థికసహాయాన్ని నేపాల్ పొందుతున్నదని ఆ దేశ ప్రధాని డా॥ తులసీగిరి ఇక్కడ తెలిపారు.

శాట్మాండు నుండి లాసా వరకు చైనా వివాదాస్పదమైన రోడ్డును నిర్మించుతున్నదని వీరన్నారు. ఇండియాతో ఇప్పుడు నేపాల్ సంబంధాలు చాలా బాగుపడినాయని నేపాల్ తన పొరుగుదేశాలయిన ఇండియా చైనాల రెంటితో సత్సంబంధాల కోరుతున్నదని తులసిగిరి చెప్పారు.

## సిద్దిపేటలో లలితకళా సమితి స్థాపన

సిద్దిపేట, అక్టో 25

తేది 20-10-1963 సాయంత్రము 6 గంటలకు స్థానిక ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలలో శ్రీయుత ఎం. శ్రీరాములు ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన సమావేశం జరిగినది. పార్థనానంతరం ప్రఖ్యాత కళాకారులు, ఆంధ్రప్రదేశ్ లలితకళా ఎకాడమీ సభ్యులు శ్రీ కె. రాజయ్యగారు లలిత కళలు వాటి విలువల గూర్చి ఉపన్యసించుచూ, ప్రజాస్వామ్యంలో ప్రజలే లలితకళలను, కళాకారులను పోషించవలసిన బాధ్యత ఎంతయో కలదని మనవిచేసుకొనిరి. మన సంస్కృతిని సంరక్షించు లలితకళలను కాపాడుకొనుటకు కళాకారులకు మరియు యువ కళాకారులకు తగినసహాయం ప్రోత్సాహము కలుగజేయుటకు రాష్ట్రలలిత కళా ఎకాడమీకి అనుబంధ సంస్థగా నుండి కళాసేవచేయుట ఈసమితిస్థాపన ముఖ్యోద్దేశమనిరి.

తదుపరి వక్తలు శ్రీ పాచ్. వెంకటరామయ్యగారు దేవీనవరాత్రిలలో లలితకళల సంరక్షణార్థం సమితిని స్థాపించుకృషిని ప్రశంసించుచు ఉపన్యసించిరి. ప్రముఖకవులు శ్రీ వేముగంటి నరసింహాచార్యులుగారు ఈ జాతీయ ప్రతిజ్ఞదినోత్సవ శుభసమయమున లలితకళా సమితి సంస్థాపనను మిక్కిలి ప్రశంసిస్తూ లలితకళలద్వారా జాతీయ సమైక్యత సమకూరగలదని నొక్కివక్కాణించిరి. శ్రీ వి. కృష్ణమూర్తిగారు పారతంత్ర్యములో కళలకు కళాకారులకు తగిన ప్రోత్సాహం లేకుండెను. స్వాతంత్ర్యోదయముతో కళలను పునరుజ్జీవింపజేయుటకు తగిన ప్రోత్సాహం కలిగించుటకు ప్రభుత్వం చాలా కృషిచేయుచున్నదనిరి. కళాకారులకు తమ కళానిపుణత్వమును పెంపొందించుకొనుటకు యీ సంస్థ యెంతయో ఉపకరించగలదని అభిప్రాయపడిరి.

శ్రీ పి. వి. బ్రహ్మయ్యగారువృత్తులన్నియు కళాన్వితములు కావున వాటినిగూర్చి వ్యాస రూపమున ప్రకటించుట శ్రేయోదాయకమనిరి. శ్రీ అమీర్ హంజాగారు మానవునికి లలిత కళలు అందాన్ని ఆనందాన్ని కలుగజేయగలవని నుడివిరి. సభాధ్యక్షులు శ్రీ శ్రీరాములుగారు తమ సందేశములో అన్ని రంగములను పోత్సహించుట ప్రభుత్వ ముఖ్యోద్దేశమయియున్నదనియు, జీవితము బొక కళ; లలిత కళలు మానవునికి ఆధ్యాత్మికానందము కలుగజేయగల సాధనములనిరి. లలిత కళోపాసన తప్పనిసరిగా నందనుచు, కళాకారులను అభినందించుచు, సంస్థ మున్ముందు చాల అభివృద్ధి పొందగలదని తమ విశ్వాసము ప్రకటించిరి.

సభకుకళాభిమానులు, కళాకారులు పలువురు విచ్చేసిరి. ఏబది (50) మంది సమితికి సభ్యులయిరి. సమితి నిర్వహణ మావళి ఆమోదింపబడినది. త్వరలో యువచిత్రకారుల, రాష్ట్ర చిత్ర కళా ప్రదర్శనమొకటి ఏర్పాటు చేయుటకు తీర్మానింపబడినది. సమితికి ఈక్రింది కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకోబడినది: అధ్యక్షులు శ్రీ కె. రాజయ్యగారు, ఉపాధ్యక్షులు: శ్రీ పాచ్. వెంకటరామయ్యగారు, కార్యదర్శి కె. వై. గిరిగారు, సంయుక్త కార్యదర్శులు శ్రీ వై. బాలయ్యగారు మరియు శ్రీ ఎం. పోశ్‌నాథముగారు, కోశాధికారి శ్రీ కె. బాలరత్నముగార్లు మరియు కార్యవర్గ సభ్యులుగా సర్వశ్రీ వేముగంటినరసింహాచార్యులు వి. కృష్ణమూర్తి, పి. వి. బ్రహ్మయ్య, యస్. వెంకటేశ్వరరెడ్డి, ఐ. నారాయణ, యస్. చిదంబరము, కె. శేషయ్య మరియు మహ్మద్ ఇస్మాయిల్ ఖురేషీగార్లు ఎన్నుకోబడిరి. తదుపరి తేనీటివిందు జరిగినది.

కార్యదర్శి కృతజ్ఞతల సమర్పణానంతరము జాతీయ గీతాలాపనతో సభ సమాప్తమైనది.

## సంపూర్ణ మహాభారత హరికథా కాలక్షేపం

నిజామాబాద్, అక్టో 25

తేది 8-9-1963 ఆదివారం నుండి నిజామాబాదు కొత్తగంజులో బ్రహ్మశ్రీ బోలా శంకర్ నారాయణదాస్ హరిదాస్‌గారిచే సంపూర్ణ మహాభారతము హరికథాకాలక్షేపం జరుపబడెను. ఇట్టి హరికథ 35 దినముల వరకు జరిగెను. కథ ఆరంభమునుండి సంపూర్ణం అయ్యేవరకు సుమారు 20 పల్లాల బియ్యముతో బీదలకు అన్నదానము చేయబడెను. ప్రతిదినము పట్టణములోని వేలకొలది జనులు ఇట్టి కథను విని ఆనందపడిరి. ఇట్టి కథను జరిపించుటకు శ్రీయుతులు దేవత పావయ్య, డిచ్‌పల్లి రాజన్న, పార్శి గంగయ్య, విఠల్ రెడ్డి సాయిరెడ్డి నాగన్న, మామిడిరాజన్న, గంగూని రాజమల్లయ్య, విఠల్ మోనాజీ, గంగూనిబాలాజీ, జి. చంద్రము, గంగూనిరాజారాం, తాతా, బి. పోశెట్టి, సంఘం బాలయ్య మరియు ఇతర చాలామంది పెద్దలు శ్రద్ధవహించిరి. కథాసందర్భంలో భక్తాదులెల్లరు హరిదాసుగారిని ఉచితరీత్యా సన్మానించిరి.

చివరిరోజు శ్రీ సంఘం బాలయ్యగారి కృతజ్ఞతలతో కథా కార్యక్రమం సమాప్తమయ్యెను.

## ఫిలిం ప్రొడ్యూసర్లకు ఇవ్వాల్సిన ప్రోత్సాహం

మంత్రి మండలి ఉపసంఘంచే పరిశీలన

హైదరాబాదు, అక్టో 25

ఆంధ్రప్రదేశ్‌లో చలన చిత్రాల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి రాష్ట్ర మంత్రిమండలి ఏర్పాటుచేసిన ముగ్గురు సభ్యుల మంత్రివర్గ కమిటీ వచ్చేవారం తొలి మారుగా సమావేశమవుతుంది.

ఈ కమిటీలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్లానింగ్ మంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి సమాచార మంత్రి పి. వి. నరసింహారావు గారలు ఉన్నారు. ఈ కమిటీ ఆంధ్రప్రదేశ్‌లో చలన చిత్రాల నిర్మాణాని కై ప్రొడ్యూసర్ల ఆకర్షించడానికి కల్పించవలసిన సౌకర్యాల పరిశీలించగలదు.

# జమిస్థాన్‌పుర ప్రభుత్వోన్నత పాఠశాల - వ్యవహారం

## మరో చోటికి మార్చుపట్ల స్థానిక ప్రజల తీవ్ర వ్యతిరేకత

హైదరాబాదు, అక్టో 25

ముషీరాబాదులోని పురాతనమైన జమిస్థాన్‌పుర ప్రభుత్వోన్నత పాఠశాలను వేరొకచోటకు తరలించే విద్యాశాఖ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ముషీరాబాదు, ఆజమాబాదు, వివేక్‌నగర్, జవహర్‌నగర్, కొత్తపాత బోయిగూడ, పద్మారావునగర్, వెంకటాపురనగరు, కవాడిగూడ, భోలక్‌పూరు, రామానగరు, చిక్కడపల్లి పౌరులు ఒక మహజరును విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు పంపినటుల తెలియుచున్నది. పాఠశాలతల్లిదండ్రుల సంఘాధ్యక్షుడు శ్రీపఖరుల్ హాఖు కూడా యిట్లే విజ్ఞాపన చేసినారు. నగరంలో పరిశ్రామికకేంద్రాలకు కూడలియైన ముషీరాబాదు ప్రాంతంలో కార్మికుల పిల్లలకు విద్యావసరాలను తీర్చుటకీ పాఠశాల అనేక సంవత్సరములనుండి వినియుక్తముగ నుండుటయేకాక, వెనుకబడిన నిమ్నజాతులకు చెందిన బీదలు వందలాది పిల్లలు యీ పాఠశాల యందు విద్య అభ్యసించుచున్నారనియు, ప్రభుత్వమే యీ భవనాన్ని ఖరీదుచేయవలెననియు, సంవత్సరము మధ్యలో పాఠశాలను వేరొకచోటికి తరల్చిన, విద్యాపఠనమునకు మిక్కిలి అంతరాయము కాగలదనియు, వేరొకచోటికి మార్చిన రవాణా ఖర్చు భరించలేక చాలా మంది చదువు చాలించవలసిన పరిస్థితి ఏర్పడగలదనియు మజహర్‌లో వివరింపబడినదనియు తెలియుచున్నది.

ఈ విషయము మునిసిపల్ కౌన్సిలర్లు, పట్నికు వర్కర్లు కూడా విద్యాశాఖాధికారులకు నివేదించినటుల తెలియుచున్నది.

## అరబ్ లీగ్ సూచనకు మొరాకో తిరస్కృతి

కైరో, అక్టోబర్ 25

అల్జీరియా మొరాకో దేశాలు తమ సైన్యాలను సరిహద్దువివాదం ప్రారంభము కావడానికి పూర్వము ఉన్న స్థానాలకు ఉపసంహరించుకోవాలని అరబ్ లీగు చేసిన సూచనను మొరాకో ప్రభుత్వము నేడుఅధికారికంగా తృణీకరించింది.

## ఉద్యోగుల వేతనాలు పెంచాలి

మజ్దూరు సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, అక్టో 25

జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతున్నందున ప్రభుత్వము నెలసరి నూరు రూపాయలకన్నా తక్కువ వేతనము కలవారికి రు. 20, నూరు నుండి 200 వేతనం కలవారికి రు.30 హెచ్చించాలని ఆంధ్రప్రదేశ్ మజ్దూర్ సంఘ కార్యదర్శి ఎం. గోవిందాచారి ప్రకటించారు.

## పోలీసు విధుల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులు

నవంబరు 8 నుంచి ఢిల్లీలో అఖిల భారత పోటీలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25

దశమ అఖిలభారత పోలీసుపోటీలు ఈయేడాది నవంబరు 8వ తేదీనుంచి ఢిల్లీలో జరుగుతాయి. దేశమంతటినుంచీ 700 మంది పోటీదార్లతో కూడిన పోలీసుదళాలు అయిదురోజుల పాటు జరిగే యీపోటీలలో పాల్గొంటారు.

నేర పరిశోధనలో శాస్త్రీయ పద్ధతుల వాడకం, వైర్‌లెస్ వార్తాప్రసారము, రైఫిలు, రివాల్వరు షూటింగు, ప్రథమ చికిత్స, యాంబులెన్సు డిల్లు, ఫొటోలు తీయడము. మోటారు రవాణా- పోలీసు విధులకు సంబంధించిన ఈ మొదలైన పోటీలు జరుగుతాయి.

ప్రాణరక్షణకు ప్రధాన మంత్రి పోలీసు పతకం అనేక ఇతర షీల్డులూ, బహుమతులను ఈపోటీలలో నెగ్గిన వారికి బహూకరిస్తారు.

దేశములోని పోలీసుసిబ్బంది వృత్తిరీత్యా తమ విధులను నిర్వహించడములో శాస్త్రీయ పద్ధతులను ఇతోధికముగా వాడేటట్లు చూడడమే యీ పోటీల ఉద్దేశ్యము.

# బలప్రయోగానికి కమ్యూనిజమే స్వస్తిచెప్తేనే సహకరిస్తాం

## విదేశాంగ విధానంపై బ్రిటన్ నూతన ప్రధాని లార్డ్ హ్యూమ్ వ్యాఖ్య

లండన్, అక్టోబరు 25

"కమ్యూనిజమ్‌లో బలప్రయోగంచేరి ఉన్నంత కాలమూ కమ్యూనిజమ్‌పట్ల నా వైఖరి మారదు. కానీ, కమ్యూనిజమ్ గురించిన సోవియట్ వ్యాఖ్యానంనుంచి బలప్రయోగమును తీసివేసినామని శ్రీ కృశ్చేవ్ ప్రకటించగానే నిజమైన సహజీవనం విషయంలోనైనా కొంచెం సాధించినామని భావించినాను. ఈ అణుయుగంలో కమ్యూనిజమ్‌లో బలప్రయోగం కూడా చేరి ఉన్నంతకాలమూ దానిపట్ల నా వైఖరి మారబోదు. బలప్రయోగమును కమ్యూనిజమ్ వదలివేస్తే పూర్తిగా సహకరించడానికి ఎదురుచూస్తాను" అన్నారు బి. బి. సి టెలివిజన్ ఇంటర్‌వ్యూలో బ్రిటిషు ప్రధాన మంత్రి లార్డు హ్యూమ్.

లార్డు హ్యూమ్ ప్రధాన మంత్రి అయిన తరువాత తొలి బి. బి. సి. టెలివిజన్ ఇంటర్‌వ్యూ ఇది: ఇంకా ఇట్లా చెప్పినారు:

"సోవియట్ రష్యా ప్రధాన మంత్రి శ్రీ నికితా కృశ్చేవ్‌ను కలుసుకుంటానని ఈ దళలో మాట ఇవ్వలేను. కానీ సంప్రతింపుల ద్వారా తగాదాలన్నింటినీ పరిష్కరించుకునే పద్ధతిని కొనసాగించవలసినదే. మరి ఆ సంప్రతింపులు ప్రధాన మంత్రులే జరపాలో విదేశాంగ మంత్రులే జరపాలో తేలవలసి ఉన్నది. ఏ అధినాయక సమావేశమునకైనా ఎప్పుడు జరగవలెననే అంశము ముఖ్యము. ఈ అంశముపై విదేశాంగ మంత్రి శ్రీ ఆర్. ఎ. బట్లర్ సలహా తీసుకుంటాననుకోండి".

అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్ కెన్నడీని త్వరలో కలుసుకుంటానని అనుకొంటున్నారా అని అడుగగా చెప్పడం సాధ్యంకాదంటూ లార్డు హ్యూమ్ ఇట్లా చెప్పినారు:

అంతర్జాతీయ పరిస్థితి ఏవిధంగా రూపొందుతుందీ అనే అంశముపై ఆధారపడి ఉంటుంది ఈ సంగతి. ఎట్టి చొరవ తీసుకొనగలమని మనం అనుకుంటున్నాము? విదేశాంగ మంత్రుల స్థాయిలోనా? లేక ప్రధాన మంత్రులు ప్రత్యేకంగా ఏమైనా దోహదపడగలరా? అనే అంశములపై ఆధారపడి ఉంటుంది ఈ సంగతి".

ఐరోపా విషయంలో బ్రిటన్ చేరిక విషయమై బ్రిటిష్ ప్రధాని ఇట్లా చెప్పినారు: ప్రస్తుత పరిస్థితిలో విషయంలో ప్రవేశానికి దరఖాస్తుచేసి ప్రయోజనం లేదు. సాధ్యమైనంత సన్నిహిత సంబంధములను ఐరోపాతో నెరపడమే మన ఇప్పటి కర్తవ్యం".

జాతి విధానములను మార్చుకునేట్లు దక్షిణాఫ్రికాపై వత్తిడి తీసుకువచ్చే విషయమై లార్డు హ్యూమ్ ఇట్లా అన్నారు: "ఏకరంగంగా ఒత్తిడి తీసుకరావడానికి నేను అనుకూలిస్తాను. కానీ ఆర్థిక ఆంక్షల విధించడం ద్వారా బహిష్కార సమితి ఈ అంశములో జోక్యం పెట్టుకొనడం పూర్తిగా పొరపాటనుకుంటాను".

ఆఫ్రికా, 



## హైదరాబాద్-ఎ

అదివారం అక్టోబరు 27

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45భక్తిరంజని: [విజయవాడ నుండి రిలే] 6-55 సూక్తిముక్తావళి, 7-00తె-వా 7-15 సంగీత శిక్షణ, (విజయవాడనుండి రిలే) 7-30 అమరవాణి, 7-45 శంకరరావు: సితార్ 8-00 అం-వా, 8-15 దేశభక్తిగీతాలు: బృందగానం, 8-30 సుబద్ధసగీత్, 8-45 పిల్లలకుపాటలు, 9-00 బచ్చోంకేలియే, 9-30 జంతు సమ్మేళనం, 9-45 గీతమంజరి, 10-00 సంగీతకచేరి 11-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00ప్రాదేశిక్ సుగంసంగీత్, 2-10 ఉ-వా, 2-30 బాలవినోదం, 3-00 మంజరి నాటిక 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికపకటలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రసుతాంశము, 6-20 నగరవాణి, 7-00 తె-వా 7-15 మెహ్ఫిల్-ఇ-షేర్: స్వీయకవిత (ఉర్దూ), 7-30 అభిజ్ఞుల అభిప్రాయం (విజయవాడ నుండి రిలే), 7-45 చిత్రసీమ, 8-00 ఆంగ్లంలో వార్తాగోష్ఠి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 ప్రసంగము (ఉర్దూ), 8-55 ప్రసుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 హైదరాబాద్ బి వలె, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్-బి

### కడప

252.1 మీ (1190 కిలోసై)

### విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాదు ఎ వలె, 7-45 వార్తాసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

49.02 మీ(6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 8-30 కె. పుష్ప ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, పుచ్చా సుబ్బారావు: మృదంగ, 9-30 ప్రసార సమాప్తి.

42. 02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30హైద్రాబాద్ ఎ వలె, 2-10 చెంబై వైద్యనాథభాగవతార్, 2-20 హైదరాబాదు బి వలె, 4-00 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥6-00 హైద్రాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎ వలె, 8-45 సంగీతరూపకమునుండి పాటలు. 8-55 హైద్రాబాదు ఎ వలె 9-25 వి రామ సంగీతము విజయమూరి వరదరాజ అయ్యంగార్, 1.30 హైదరాబాదు ఎ వలె, 10-30 ప్రసారసమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి,7-00 తె-వా,7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి (హైద్రాబాదు నుండి రిలే) 7-45 కాచిరుకిచి అరుణాచలం: నాదస్వరం, 8-00 అం-వా, 8-15 దేశభక్తిగీతాలు, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చల్లా కృష్ణమూర్తి 1-00 రంగవల్లి స్త్రీలకార్యక్రమము [హైదరాబాదు నుండి రిలే], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 హైద్రాబాదు ఎ వలె,4 00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 అభిజ్ఞుల అభిప్రాయం, 7-45 జయాభవ సంగీత రూపకం రచన:విజయమూరి శివరామరావు సమర్పణ; పాలగుమ్మి విశ్వనాథము, 8-15 ప్రకటింపబడును 8-30 ఢిల్లీ నుండిరిలే, 8-40 ఫిల్మ్‌సంగీతం, 8-55 ప్రసుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో, 9-25 ఈనెలపాట, 9-30ఢిల్లీ నుండి రిలే, 9-45 లలితసంగీతము: ఎంబి.నాగరాజు, 10-00 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి, 10-00 అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

## నగరంలో విజయదశమి సమారోహము

హైద్రాబాద్, అక్టో 25

తేదీ 27-10-63 ఆదివారము విజయదశమి సమారోహము ప్రియుత పం॥ వందేమాతరం రామచంద్రరావు ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతన ఆర్య సమాజము గోషామహాల్ లో ఉ॥ 8గంటలకు యజ్ఞము, 9-30 లకు పతాకారోహణము శ్రీయుత బి. కిషన్‌లాల్ గారిద్వారా జరుగును. మధ్యాహ్నము గం॥ 1-30 లకు నగరసంకీర్తన ము బయలుదేరి ఆర్యసమాజ్ కిషన్ గంజ్‌కు రాగలదు.

యెల్లరు అధిక సంఖ్యలో పాల్గొనగలరని ప్రార్థన.

## సమితి వ్యతిరేక ప్రదర్శనలు

డల్లాస్, అక్టో 25

గతరాత్రి ఇక్కడ సమితికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలందు ఐక్యరాజ్య సమితిలో యు. ఎస్. ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ తలపై ఒకరు ప్లాకార్డుతో కొట్టారు, కొందరు పైన ఉమ్మివేశారు.

ఐక్యరాజ్యసమితి దినోత్సవ సందర్భంగా మున్సిపల్ ఆడిటోరియంలో ఏర్పాటు చేయబడిన సభలో స్టీవెన్‌సన్ ప్రసంగిస్తుండగా వందకుపైగా ప్రదర్శకులు ఆడిటోరియమ్ గేటువద్ద పికెటింగ్ చేశారు స్టీవెన్‌సన్‌కు ఎట్టిగాయాలు తగులలేదు.

# పాకిస్తాన్ యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘిస్తే సమితికే ఛాలెంజి: మీనన్

బొంబాయి, అక్టో 25

పాకిస్తాన్‌కనుక ఐక్యరాజ్య సమితి నిర్ణయించిన యుద్ధవిరమణ రేఖను కాశ్మీర్‌లో ఉల్లంఘించితేసమితికి అది గొప్పఛాలెంజిగా పరిణమిస్తుందని మాజీ కేంద్రరక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న సమితి దినోత్సవ సభలో మాట్లాడుతూ అన్నారు.

ఐక్యరాజ్యసమితిలో మాట్లాడుతూ శ్రీ కృష్ణమీనన్ బహుకాలం భారత ప్రతినిధి వర్గనాయకుడుగా ఉండి కాశ్మీర్ చర్చల్లో భారత దృక్పథాన్ని స్పష్టంచేసిన వ్యక్తి.

నేపాల్ రాజు మహేంద్ర సమితి దినోత్సవ సందేశం ఇస్తూ చైనా-ఇండియా సరిహద్దువివాదం ఐక్యరాజ్య సమితి ద్వారా పరిష్కారం కావాలని ఒక ప్రకటనచేశారు.

## ప్రభుత్వ శాఖలలో అవినీతి, లంచగొండితనం నిర్మూలన

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 25

ప్రభుత్వ శాఖలలో అవినీతి లంచగొండితనాలను నిర్మూలించే వ్యవహారాలకు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు న్యూఢిల్లీలో అక్టోబరు 29నుంచి మూడు రోజుల పాటు సమావేశమౌతున్నారు. కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖలో సహాయ మంత్రి శ్రీ ఆర్. యం. హజార్నవీస్ సమావేశాన్ని ప్రారంభిస్తారు. దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతవహిస్తారు.

దోషులైనవ్యక్తులు తమ అక్రమ చర్యలద్వారా ఆర్జించినదానిని వారు అనుభవించకుండా చేయడానికి చట్టంలో అవసరమైన మార్పులు చేయాలన్నది, "పబ్లిక్ సర్వెంట్" అన్న పదం, మరికొన్ని తరగతుల ప్రభుత్వోద్యోగులకు కూడా వర్తించేలాగున, ఆ పదం నిర్వచన సవరించాలన్నదీ, చర్చనీయాంశాలలో ముఖ్యమైనవి.

## విజయవంతమైన ప్రయోగం

### ప్రభుత్వోద్యోగుల కంజ్యూమరు కోఆపరేటివ్ స్టోర్సు

హైద్రాబాద్, అక్టోబరు 25

ఫిబ్రవరి 1 నుండి జూలై నెల ఆఖరు వరకు మోజంజాహి మార్కెటు వద్దనున్న ప్రభుత్వోద్యోగుల కంజ్యూమర్ కోఆపరేటివ్ స్టోర్సుకు, రు. 72000 లాభం సమకూరినదని ఆంధ్ర ప్రదేశ్ ఎన్. జి. ఓ. అసోసియేషన్ ప్రతినిధి తెలిపారు. 26 జనవరిన ముఖ్యమంత్రి దీనిని ప్రారంభించారు. ఇంట నగరాలలో మొత్తం 16 డిపోలున్నవి.

## వన్యమృగ పరిరక్షణ

### బి. యెడ్. విద్యార్థుల ప్రతిజ్ఞ

హైద్రాబాదు, అక్టో 25

వన్య మృగ భద్రతా, స్వేచ్ఛలను పరిరక్షిస్తామని యిటీవల బషీర్‌బాగ్ టెయినింగ్ కళాశాలలో యేర్పాటు చేయబడిన వన్య మృగ వార ప్రత్యేక బహిరంగ సభయందు, బి. యెడ్. విద్యార్థులు ప్రతిజ్ఞ గైకొనిరి. కళాశాలలో సీనియర్ లెక్చరర్ కుమారి బి. టి. ఆశ్లేష సభ కధ్యక్షత వహిస్తూ మన జాతీయ సంస్కృతిలో భూతదయ అనాదినుండి విశిష్టతగఉన్నదని పేర్కొన్నారు. ఉపన్యాసకులు శ్రీ డి. సి. వెంకట సుబ్బన్న, శ్రీ మీర్జా సిద్దిఖ్ బేగ్, శ్రీ ఖాజా ఉమర్, శ్రీ రాజేశ్వరరావు, శ్రీ యం. యల్. నరసింహారావు, శ్రీ బి. రామానాథం, శ్రీమతి మెర్లిన్ మండోల్ సమావేశ సందర్భములో యేర్పడిన గోష్ఠిలో పాల్గొంటూ దేశములోని జంతు పక్షి సంపదలను ప్రేమించుట పౌరుని విధులలో ప్రధానమయినదనిఉద్ఘాటించారు. ఒక ఫిల్ము ప్రదర్శనం కూడ ఏర్పాటు చేయబడినది.

## కొత్త కీబోర్డుతో తెలుగు టైప్‌రైటర్లు

హైద్రాబాద్, అక్టోబరు 25

కొత్త కీబోర్డు గల కొన్ని తెలుగు టైప్ రైటర్ల కొనడానికి రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించింది. ఈ కొత్త కీబోర్డుగల టైప్‌రైటర్లు సంతృప్తికరంగా సమర్థంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా వీనిని తయారు చేయించి తన వివిధశాఖలందు ఉపయోగించగలదు.

రాష్ట్ర శాసనసభ చీఫ్ రిపోర్టర్ తయారుచేసిన ఈకొత్త కీబోర్డును ప్రభుత్వము వివిధ కీబోర్డుల పరిశీలనకు ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల సాంకేతికుల కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

## యు. పి. లో ఆహారధాన్యాల వ్యాపారం

లక్నో, అక్టో 25

ఆహారధాన్యాల అక్రమ రవాణా లేక నిల్వచేసి అధికధరలకు అమ్మే వ్యాపారాన్ని నిరోధించుటకై యు. పి. ఆహారధాన్యాల ఉత్తర్వు ఖచ్చితంగా అమలు జరుపుమని జిల్లా మెజిస్ట్రేట్లకు యు. పి. ప్రభుత్వం ఆదేశించింది.

ఈ ఉత్తర్వు ననుసరించి ప్రభుత్వం ఆమోదించిన వ్యాపారులే ఆహారధాన్యాల వ్యాపారాన్ని చేయాలి. ఆహార ధాన్యాల దాచరాదు.

## జోర్డాన్‌రాజు భారత పర్యటన

న్యూఢిల్లీ,అక్టో 25

జోర్డాన్ రాజు హుస్సేన్ భారత పర్యటనకై రాష్ట్రపతి ఆహ్వానాన్ని అంగీకరించారు. డిసెంబరు తొలిపక్షంలో ఆయన భారత పర్యటనకు రాగలరట.

## కీటకాలలో 'జీవిత భీమా'

తాష్కెంట్, అక్టో 25

కీటకాలకు ఒక విచిత్రమైన "జీవిత భీమా" పద్ధతి వున్నదని సోవియట్ జీవశాస్త్రజ్ఞురాలు రాయిసా ఉషాంటిన్ స్కాయా తెలియజేస్తున్నారు. వేరు వేరు కీటకాలకు కాక, మొత్తం జాతి మనుగడకే యీ భీమా అని ఆమె అంటున్నారు.

ఎలాంటి అననుకూలపరిస్థితులలోనైనా కీటకాలు సంతానాన్ని ఉత్పత్తి చేయగలవు. వేసవి ప్రారంభములో సంతానోత్పత్తి జోరుగా సాగుతున్నప్పుడు, వాటి మనుగడకెలాంటి ప్రమాదమూ లేనప్పుడు, ఉదాహరణకు కొలరేడోబీటిల్స్‌అనే కీటకాలలో కొన్ని (3 నుండి 6 శాతం) సంతానోత్పత్తి చేయకుండా పూర్తి విశ్రాంతి తీసుకుంటాయి. ఈ విశ్రాంతి కొన్ని రోజుల నుండి రెండుమూడేళ్ళ వరకూ వుండవచ్చును. మిగిలిన కీటకాలన్నీ మరణిస్తే, యివి మళ్ళీ సంతానోత్పత్తిచేసి జాతిని కాపాడతాయి. ఇది కీటకాల సాధారణ ప్రకృతి సూత్రం. వ్యవసాయ పండల నిర్మూలనకు యీ సమస్యను పరిశోధించడం చాల అవసరమని ఆమె అభిప్రాయం.

# నాల్గవ ప్రణాళికలో గ్రామీణాభ్యుదయం

## పరిషత్తులు, సమితులచే పథకాల తయారీ

హైద్రాబాద్, అక్టో 25

ఆంధ్రప్రదేశ్ నాల్గవ ప్రణాళికలో విశేషంగా "గ్రామీణ ప్రణాళిక" ఉండగలదని గ్రామీణ అభ్యుదయానికయి నాల్గవ ప్రణాళికలో చేయబడుతుంది. 450 కోట్ల వ్యయంలో నాల్గవ భాగంఖర్చు చేయబడుతుందని చెప్పబడుతున్నవి.

జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులు ఈగ్రామాభ్యుదయ ప్రణాళికను రూపొందిస్తాయి. నేడు రాష్ట్ర మంత్రిమండలి ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నది.

జిల్లా పరిషత్తులు సెకండరీ విద్యా కాకపోకల సౌకర్యాలకు సంబంధించిన పథకాలను పంచాయత్ సమితులు ప్రాథమిక విద్య, ఆరోగ్య కేంద్రాలు చిన్ననీటి వనరులు గ్రామీణ పరిశ్రమలు మత్స్య పరిశ్రమ తోటల పెంపకం విత్తనాలు క్రిమిసంహారకాల కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన పథకాల రూపొందిస్తాయి

మంత్రిమండలి నాల్గవ ప్రణాళికపై స్కీముల తయారీకి వివిధ రచనా బృందాల ఏర్పాటు చేసింది. ఇవి సిద్ధం చేసే ప్రతిపాదనల ప్రణాళికా సలహా కమిటీ పరిశీలిస్తుంది.

ఈ పథ్నాలుగు రచనా బృందాలు, ఆర్థిక వనరులు, వ్యవసాయం, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ఆయాకట్టు ప్రాంతాల అభివృద్ధి, పరిశ్రమలు, వైద్యం, ఆరోగ్యం, పట్టణ అభివృద్ధి, రోడ్లు, రవాణా, ప్రచారం యాత్రా సౌకర్యాలు, పంచాయత్ రాజ్, సాంఘిక సంక్షేమం, అంగబలానికి సంబంధించినవి.

## మంథెనలో దసరా ఉత్సవాలు

మంథెన, అక్టోబరు 25

ఇచ్చట దసరా ఉత్సవాల సందర్భముగా శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయ ఆవరణలో సుప్రసిద్ధ పండితులైన శ్రీ వానమామలై లక్ష్మణాచార్యులు గారు భాగవత సప్తాహమును సమాప్తము చేసి శ్రీరామానుజ గీతాభాష్య ప్రవచనము ప్రారంభించియున్నారు. ప్రతి రోజు వందలకొలది భక్తులు పాల్గొంటున్న ఈ కార్యక్రమపు ఏర్పాట్లను తిరువరంగం శేషాచారి మరియు శ్రీమతి గంగమ్మ గారలు చేసియున్నారని తెలుస్తుంది.

## బొగ్గు గనుల నిర్వహణ

న్యూఢిల్లీ, అక్టో 25

దేశంలో 1963 జులై నెలలో 823 బొగ్గు గనులు పనిచేశాయి. వాటిల్లో రోజుకు సగటున 410522 మంది కార్మికులు పనిచేశారు. అంతక్రితము నెలలో 826బొగ్గు గనులుపనిచేశాయి. వాటిలో 422,596 మంది కార్మికులు పనిచేశారు. గనులశాఖ చీఫ్ ఇన్సుపెక్టరు విడుదలచేసిన అధికార సమాచారాన్నిబట్టి ఈ విషయాలు తెలుస్తున్నాయి.

## సంగీత సమర్పణలో క్రొత్త పద్ధతులు

ఢిల్లీలో నవంబరు నుండి గోష్ఠి

న్యూఢిల్లీ, అక్టో 25

"సంగీత సమర్పణలో కొత్త పద్ధతులు"అనే విషయంపై గోష్ఠిఒకటి నవంబరు 6,7,8 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుంది. నవంబరు 2 నుంచి 10 వ తేదీవరకు జరిగే ఆకాశవాణి దశమ సంగీతసమ్మేళనంలో భాగంగా ఏర్పాటుపుతున్న ఈ గోష్ఠికి ప్రఖ్యాతి వహించిన సంగీతశాస్త్ర విద్వాంసులు హాజరవుతారు.

డాక్టరు ఆర్. ఎల్. రాయ్, పండిట్ ఓంకార్ నాథ్ ఠాకూరు, డా॥ ప్రేమ్ లతశర్మ, డా॥ ఎస్. ఎస్. రతన్‌జన్కర్, డా॥ డి.జి. వ్యాస్, శ్రీ సి ఆర్. రాజా, ప్రభృతులు హిందూస్తానీ సంగీత బాణీల గురించి, ప్రొఫెసర్ పి. సాంబమూర్తి, శ్రీమతి లక్ష్మీనారాయణ్ నాయర్, శ్రీ వి. వి. శరగోపన్, శ్రీ టి. కె. జయరామ అయ్యర్ ప్రభృతులు కర్ణాటక సంగీత బాణీల గురించి వివరిస్తారు.

ఈ గోష్ఠిలో పాల్గొనేవారు "సంగీత రీతులూ, బాణీలూ" "సంప్రదాయాల విలువ", "రేడియోలో సంగీతము", "కళాభిరుచులకుగల ప్రాముఖ్యము" మొదలయిన అంశాలపైన ప్రత్యేక వ్యాసాలు చదువుతారు.

న్యాయమూర్తి టి. ఎల్. వెంకట్రామఅయ్యర్ ఈ గోష్ఠికి అధ్యక్షత వహిస్తారు.

## జాతీయ సమైక్యతాదినోత్సవం

మంథెన, అక్టోబరు 25

జాతీయ సమైక్యతాదినోత్సవ సందర్భాన మూల ప్రాతిపదిక పాఠశాల, హరిజనవాడ, మఠం వీధి పాఠశాలల విద్యార్థులు ప్రభాతఫేరీ తీశారు.స్థానిక బాలికోన్నత పాఠశాల, జె. బి. ఎస్, మఠం వీధి మున్నగు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయపతాకము ఎగుర వేయబడింది.

ఉదయము జె.బి. ఎస్. అధ్వర్యాన శ్రీ జి. శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సమావేశములో శ్రీ విశ్వనాథ రావులో కే, ఇ. ఒ. విద్య మున్నగు వారు ప్రసంగించారు.

పంచాయతీసమితి ఆధ్వర్యాన మునిసిపాలిటీ ఆఫీసుముందు శ్రీ పి. కిషన్ రావు, పంచాయతీసమితి ప్రెసిడెంటు గారి అధ్యక్షతన ఒక బహిరంగ సమావేశము జరిగింది. పలువురు అధికార, అధికారేతరులతోకూడిన ఈ సభలో శ్రీయుతులు గీట్ల జనార్దనరెడ్డి గులుకోట శ్రీరాములు, పోకటరాజన్న అనధానికారులు జాతీయ సమైక్యతా ప్రాముఖ్యాన్ని వివరించారు.

అధ్యక్షులవారు ఉపసంహరిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులుపౌరులు వివిధ రంగాలలో తమ తమ విధులను శ్రద్ధగా నిర్వహిస్తూ అధికోత్పత్తులను సాధించి అత్యవసర పరిస్థితుల దృష్ట్యా జాగరూకులై ఉండాలని తెలిపారు.

శ్రీ నిజాముద్దీన్, ఎస్.ఇ.ఒ. కృతజ్ఞతల తరువాత జాతీయ గీతాలాపనతో కార్యక్రమము ముగిసింది.

## 1963-64లో బొగ్గు ఉత్పత్తి

### లక్ష్యాన్ని అందుకోగలిగే అవకాశం

హైద్రాబాద్, అక్టో 25

1963-64 సంవత్సరానికై పెట్టుకున్న లక్ష్యానికి అనుగుణముగానే మన దేశంలో బొగ్గు ఉత్పత్తిజరుగుతున్నది.

వర్తమాన ఆర్థిక సంవత్సరములో 69.04 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం పెట్టుకోబడింది. 1963 ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు జరిగిన బొగ్గు ఉత్పత్తి 27.73 మిలియన్ టన్నులు. గత సంవత్సరం అనగా 1962లో ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు జరిగిన ఉత్పత్తి 24.79 మిలియన్ టన్నులు. ఈస్థాయిలో ఉత్పత్తి కొనసాగిన ఈ సంవత్సరానికయి పెట్టుకున్న లక్ష్యాన్ని నిస్సందేహంగా అందుకోవచ్చును.


8 వ సంయుక్త వారం!

కుటుంబములకు వినోదమునిచ్చు మహత్తర చిత్రం.

గోకుల్ ప్రొడక్షన్స్:

శ్రీ తిరుపతమ్మ కథ

దర్శకత్వం: బి. ఎస్. నారాయణ

సంగీతం: పామర్తి, బి.శంకర్రావు (హైదరాబాద్)

తా: ఎస్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రాజసులోచన, హేమలత, సూర్యకాంతం, రమణారెడ్డి.

రాహత్ రాజేశ్వర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30:

మరియు తీరందాజ్ - (కరీంనగర్)

జి. ఆర్. టాకీస్ - (హన్మకొండ)

తదుపరి మార్పు: ప్రభాత్ - నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.



20 వ వారం!




ప్రభాత్ అజంతా

హైద్రాబాద్ సికింద్రాబాద్.

ఆటలు: 2-45, 6-00, 9-30.



నేటి రాత్రి నేటి రాత్రి

* రాజు పేద *

* కొత్త ప్రింటు *

దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు.

తా: ఎస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, (కీ. శే.) ఆర్. నాగేశ్వరరావు, లక్ష్మీరాజ్యం, సుధాకర్.

కమల్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00 9-30.



నేడే చూడండి. నేడే చూడండి,

జయంతి పిక్చర్స్:

శ్రీ కృష్ణార్జున యుద్ధం

నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి

తా: ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, బి. ఎస్. సరోజ, గుమ్మడి.

లిబర్టీ- బషీర్‌బాగ్, హైద్రాబాద్.

ఆటలు: 2-45, 6-15, 9-30.



థియేటర్లు క్రిక్కిరిసిపోవుచున్నవి.

హెచ్. ఎస్. రావల్స్:

మేరె మహబూబ్

(ఈస్ట్‌మన్ కలర్)

* అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, సాధన, నిమ్మి, ప్రాణ్, అమిత, జానీవాకర్.

దిల్‌షాద్ - హైద్రాబాద్ మినర్వా - సికింద్రాబాద్

నేడు, రేపు, సోమవారం 4 ఆటలు: 11-30, 3-00, 6-30, 9-45 గం.

మరియు సాదియా-బారంగాబాద్. రమేష్-నిజామాబాద్

—: దిల్‌షాద్ విడుదల :—



10 వ సంయుక్త వారం!

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్

లక్షాధికారి

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, నాగయ్య, రేలంగి, గిరిజ.

దర్శకత్వం: వి. మధుసూదనరావు

సంగీతం: టి. చలపతిరావు

సాగర్ హైద్రాబాద్

ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-00, 6-00. 9-30.

మరియు లక్ష్మి- వరంగల్ మోహన్- నిజామాబాద్

—వాణి విడుదల.

ప్రకటన

మహబూబ్‌నగర్‌లో రిజిష్టర్డ్ స్టాకిస్టు మరియు కంట్రోల్డ్ స్క్రాప్ స్టాకిస్టు నియామకం

మహబూబ్‌నగర్‌లో చెడిపోయిన ఐరన్ అండ్ స్టీల్ వస్తువులకు రిజిష్టర్డు స్టాకిస్టు మరియు కంట్రోల్డు స్క్రాప్ స్టాకిస్టు నియామకమునకు ఐరన్ అండ్ స్టీల్ వ్యాపారంలో అనుభవంకలిగి మరియు రు: 2 లక్షల సాలవెన్సీతో వ్యాపారస్తుల నుండి మరియు మంచి ఆర్థికస్తోమతవున్న కంపెనీల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

పూర్తి వివరముల నిచ్చుటకు దరఖాస్తు ఫారములు మరియు జత పరుచవలసిన సర్టిఫికెట్లు రు. 2/- (రెండు రూపాయలు మాత్రమే) చెల్లించి డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డు కమాడిటీస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అబిడ్ రోడ్, హైద్రాబాద్ లేక అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ మహబూబ్‌నగర్ నుండి పొందవచ్చును. దరఖాస్తుఫారంలో పేర్కొనబడిన ప్రకారం సంబంధించిన డాక్యుమెంట్లతో దరఖాస్తును డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డు కమాడిటీస్, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్‌కు 21-11-63 లోపు అందజేయవలెను.

(సం) అల్లా యార్ ఖాన్

డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డు కమాడిటీస్.



12 వ సంయుక్త వారం

జంటనగరములో ఉత్తమ వినోద చిత్రం

రావల్ ఫిలిమ్స్:

దిల్ హి తో హై

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్‌హుసేన్, సబితాభట్టర్జీ,

దర్శకత్వం: పి. ఎల్. సంతోషి, అండ్ సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.

జమ్‌ఖుద్ - హైద్రాబాద్ నటరాజ్ - సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 గం.

మరియు పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.



నేటి రాత్రి నేటి రాత్రి

ఈ సంవత్సరపు ఉత్తమ సంగీత వినోదమయ చిత్రం.

ఫిలిమ్స్ అండ్ టెలివిజన్ (62

* ఉస్తాదోంకే ఉస్తాద *

(చిత్రంలోని బొన్నత్యము, ముగింపు బయలు పరచకండి)

తా॥ అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, షకీల్, జానీవాకర్, హెలెన్, అన్వర్, షకీలాబాను, షేక్ ముక్తార్.

దర్శకత్వం: బ్రిజ్. లిరిక్స్: అసద్ సంగీతం: రవి.

ప్యాలెస్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్

నేడు, రేపు, 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మరియు సింధ్ — లాతూర్

—మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

## తజికిస్తాన్‌లో భారతీయ మాండలిక భాష

లెనిన్‌గ్రాడ్, అక్టో 25

తజికిస్తాన్‌లోని గిస్సార్ లోయలో నివసిస్తున్న సుమారు ఒక వెయ్యి మంది ప్రజలు పర్సియా అనే ఒక భారతీయ మాండలిక భాషనుమాట్లాడుతున్నారు లెనిన్‌గ్రాడ్ ప్రాచ్యవిద్యా నేత్త ఐయెసిప్ ఓరాన్‌స్కీ యీ భాషను గురించి పరిశోధించి ఒక గ్రంథం వ్రాశారు. అది త్వరలో వెలువడుతుంది.

ఈ మాండలిక భాషను (దీనికి లిపి లేదు) ఓరాన్‌స్కీ 1954 లో కనుగొన్నారు. ఈ భాష యిక్కడ తరతరాలుగా వాడుకలో వుంది.

"ఈభాషను మాట్లాడుతున్న ప్రజలు భారతదేశం నుండి వచ్చినవారి సంతతే ననీ, వారు ఆఫ్ఘనిస్తాన్ ద్వారా మధ్య ఆసియాకు వలస వచ్చినవారనీ చెప్పవచ్చును. అందుకనే వారిని స్థానిక ప్రజలు ఆఫ్గాన్‌లని పిలుస్తున్నారు"అని ఓరాన్‌స్కీ ఒక టాప్ విలేఖరితో అన్నారు. ఈ భాష పంజాబీ, లాందా భాషలకు దగ్గరగా వున్నదని, రాజస్తానీ భాషకూ దీనికి కూడా కొన్ని పోలికలున్నాయనీ ఆయన తెలియజేశారు.

మధ్య ఆసియాలో (తాష్కెంట్, ఫెర్గానా ప్రాంతంలో) ఒక తెగవారు మాట్లాడే మరొక భారతీయ మాండలిక భాషను గురించి కూడా ఓరాన్‌స్కీ పరిశోధన చేశారు. 1870 లో మొట్టమొదట రష్యన్ యాత్రికుడు అలెగ్జాండర్ విల్కిన్స్ యీ భాషకు చెందిన200మాటలనువ్రాసుకున్నారు.

ఈరెండు భాషలను సరిపోల్చిచూసి ఓరాన్‌స్కీ ఇవి మధ్య, వాయు వ్యవహారభాషలకు చెందినవని అభిప్రాయ పడుతున్నారు.

వచ్చే జనవరిలో ఢిల్లీలోజరుగనున్న 26 వ అంతర్జాతీయ ప్రాచ్య విద్యా వేత్తల మహాసభకు ఆయనీవిషయమై ఒక నివేదిక తయారు చేస్తున్నారు.

## ఆసియా,ఆఫ్రికాదేశాల ఆర్థిక సాంఘిక సమస్యలు

ఆర్థిక సాంఘిక ఉప సంఘంలో సోవియట్ ప్రతినిధి వాదన

న్యూయార్కు, అక్టోబరు25

ఐ. రా. స, జనరల్ అసెంబ్లీ 3వ ఉపసంఘము (సాంఘిక, సాంస్కృతిక, మానవతాసంఘము), ఆర్థిక సాంఘిక ఉపసంఘము సమర్పించిన ప్రపంచసాంఘిక పరిస్థితిని గురించిన నివేదికను చర్చించింది.

ఈ సమావేశములో ప్రసంగిస్తూ సోవియట్ ప్రతినిధి వి.జి. సోలోదోవ్ నికోవ నూతన ఆసియా, ఆఫ్రికా దేశాలలోని సమూలమైన సాంఘిక పరిణామాలపట్ల ఈ ఉపసంఘము తన దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు.

వలస పరిపాలనా కాలములో ఏర్పడిన ఆర్థిక, సాంఘిక పరిస్థితులను మార్చుకునే కర్తవ్యాన్ని యిప్పుడే రాజ్యాలు ఎదుర్కొంటున్నాయి.వలస విధానమువల్లనూ, సామ్రాజ్య వాదంవల్లనూ, పూర్వ లింజంవల్లనూ సంక్రమించిన దుష్పరిణామాలను నిర్మూలించుకుంటేనేతప్ప ఈనూతన స్వతంత్ర దేశాలు ఆర్థిక, వైజ్ఞానాభివృద్ధిని సాధించజాలవు. కాబట్టి ఇంతవరకు సామూహికరంగములో ఐ.రా.స.కార్యకలాపాలను పునః పరిశీలించడం అవసరం అన్నారాయన. ఐక్యరాజ్యసమితి ఈ దేశాలలోని ఆర్థిక సాంఘిక పరిస్థితులను వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

—....

## శ్రీమతి అల్లూరి అన్నపూర్ణమ్మ

హైదరాబాద్, అక్టోబరు 25

శాసనమండలి చైర్‌మన్ శ్రీమాడపాటి హన్మంతరావు ఈ మధ్య శాసనమండలికి ఎన్నికయినట్టి శ్రీమతి అల్లూరిఅన్నపూర్ణమ్మచే నిన్న ప్రమాణ స్వీకారము చేయించారు.

## జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలపట్ల ఆందోళన

హైదరాబాద్, అక్టోబరు 25

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియెట్ అసోసియేషను, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం. తెలంగాణా ఎయిడెడ్ మరియు ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయుల గిల్డు హైదరాబాదు ఎన్. జి. ఓ. ల సంఘ ప్రతినిధులు జీవితావసర వస్తువుల ధరలు విపరీతముగా పెరుగుతున్నందుకు ఆందోళనను వ్యక్తముచేస్తూ ప్రభుత్వము ఉద్యోగులకు పెరుగుతున్న ధరలనుండి తట్టుకోడానికి వెంటనే ఆర్థిక సహాయాన్ని ఇవ్వాలని ప్రకటించారు.

.....

## మహబూబు నగరంలో వ్యవసాయక్షేత్ర వివాదం

మహబూబ్‌నగరు, అక్టోబరు 25

మహబూబ్‌నగరు ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాల స్వాధీనములో మన్న సుమారు 16 ఎకరాల విస్తీర్ణంగల "అగ్రికల్చరల్ ఫార్మ్" కొన్ని నెలలనుండి వివాదాస్పదముగ యేర్పడి పాఠశాల "ఎలక్ట్రిఫ్"లలో ఒకటైన వ్యవసాయ విజ్ఞానబోధనకు తీవ్ర అంతరాయము కలిగి విద్యార్థులు ఆందోళన పడుచున్నారు. పాఠశాలకు చెందిన క్షేత్రములో సగభాగము ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి మంజూరు చేయబడగా అపల్లపుభూమి వ్యవసాయానికనువైనదిగాని కట్టడానికనుకూలముగలేదు.మిగిలిన సగభాగానికి "రెడ్డి హాస్టలు" నిర్మాణ ప్రతిపాదనతో క్లెయిము చేయబడుచున్నది. కాని స్థానిక ఇంజనీరు ఈభూమి "వెట్ లాండ్"గా సర్టిఫై"చేసి యున్నారు. శ్రీ జె. పి. యల్‌గ్విన్ విద్యాశాఖ కార్యదర్శిగా నున్నప్పుడుఈ క్షేత్రము పాఠశాలపేర పట్టాలో నున్నదని హాస్టలు కొరకివ్వడము అనుచితమని ప్రభుత్వానికి నివేదించినటుల తెలియుచున్నది. విద్యాశాఖ డైరెక్టరుకూడ ఇదే అభిప్రాయాలను వెల్లడిస్తూ ప్రజా విద్యకు ఉపయోగపడుచున్న స్థలానికి క్లెయిము చేయడము విరమించుకోవాలనికూడ సూచించినట్లు చెప్పబడుచున్నది. పిమ్మట రెవిన్యూ బోర్డు జిల్లాకలెక్టరుకు వ్యవసాయ క్షేత్ర స్థలములో కొంత భాగాన్ని రెడ్డి హాస్టలు ప్రతినిధి శ్రీకె. అచ్యుత రెడ్డికి అప్పగింపవలెనని ఆదేశించారట. కాని ఈచర్యకు విద్యాశాఖ ఆమోదం తెలుపలేదు. మహబూబ్‌నగరుజిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ జానకిరాం, రాష్ట్రోపాధ్యాయ సంఘ అసోసియేట్ అధ్యక్షులు శ్రీ వి. వెంకటరత్నం ఇటీవల డైరెక్టరేట్ అధికారులకు ఈ విషయము సమగ్రముగ నివేదింపగ నెలాఖరులోపుగ మహబూబ్‌నగరమును సందర్శించి తగు చర్య తీసికొనునట్లు హామీఇవ్వబడినది.

ఇది ఇట్లుండగా బహుళార్థ సాధకోన్నత పాఠశాల స్వాధీనములో సుమారు 60 యేండ్ల నుండి ఉన్న భూమిని "ఫయిరుస్టేషన్" నిర్మాణార్థము ఇచ్చివేయవలెనని మునిసిపాలిటి విద్యాశాఖతో సంప్రదించకుండ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆదేశించినది. అయితే మునిసిపాలిటీ పంపిన పత్రములో "ఫయిరు స్టేషన్" ప్రజా సంక్షేమానికి సంబంధించినదగుటచే దీని కామె అంతరాయము తెలుపరాదని పేర్కొన బడినదట. మునిసిపాలిటీ దృష్టిలో "విద్య ప్రజా సంక్షేమానికి సంబంధించినది కాదేమో" అని కొన్ని వర్గాలు ఇచట వ్యాఖ్యానించుచున్నవి. "రెడ్డి హాస్టలు" "ఫయిరు స్టేషను" నిర్మాణ క్లెయిముల మధ్య పాఠశాల ప్రధానోపాధ్యాయిని సతమత మవుచున్నదని తెలియుచున్నది.

.....

## పెక్కు కార్మిక విద్యా కేంద్రాల స్థాపనా వశ్యకత: రాందేవ్

హైదరాబాద్, అక్టో 25

కార్మికులకు సరళపద్ధతిలో విజ్ఞానాన్ని గరపుతూ తద్వారా వారి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి దోహదము కలిగిస్తూ కార్మికులవిద్యా కేంద్రాలు సమర్థవంతమైన పాత్ర నిర్వహిస్తున్నాయనీ భవనాల, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీ ఖాన్ అన్నారు.

చంచలగూడాలోని మానవ సేవా సమితి ఆవరణలో కార్మికుల విద్యా పథకం కింద యూనిట్ స్థాయి తరగతుల ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ మంత్రి పై విధంగా అన్నారు.

శాసనసభ్యుడు బి. రామ్‌దేవ్ అధ్యక్షత వహించారు.

శీఘ్రగతిన పారిశ్రామికీకరణ జరుగుతున్న దృష్ట్యా, జంటనగరాలలో ఎక్కువగా కార్మికుల విద్యాకేంద్రాలను ప్రారంభించవలసిన ఆవశ్యకత ఉందని శ్రీ రామ్‌దేవ్ అన్నారు.

ఎజ్యుకేషనల్ ఆఫీసరు శ్రీ ఖాజా మొహియుద్దీన్ తమ నివేదికలో ఇంతవరకు ప్రాంతీయ కేంద్రం 300మంది కార్మికులకు శిక్షణ గరిపినదనీ యూనిట్ స్థాయి తరగతులు 170కి పైగా ప్రారంభించబడినాయనీ తెలిపారు.

శ్రీ భాగ్యరెడ్డి మరియు శ్రీ కిషన్‌రావు కృతజ్ఞతలు తెల్పారు.

## వేతనాలకై వరంగల్ బి.యెడ్ విద్యార్థుల అభ్యర్థన

హనుమకొండ, అక్టో 25

వరంగల్ ప్రభుత్వ ట్రెయినింగు కళాశాల ఉపాధ్యాయ సంఘ సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ సమావేశము కొలదిదినాల క్రితమిచట సమావేశమై 63-64 సంవత్సరమునకు వెనుకటివలె బి.యెడ్. విద్యార్థులకు వేతనములు మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ ఒక తీర్మానము చేశారు. సంఘాధ్యక్షులు శ్రీ వెంకటరెడ్డి సమావేశమున కధ్యక్షత వహిస్తూ వేతనాలు యీ సంవత్సరం బి. యెడ్. విద్యార్థులకు నిరాకరింపబడడము వలన విద్యార్థులు హీనమైన ఆర్థిక దుస్థితికి, మనోసంక్షోభాలకు గురియై కళాశాలలో అధ్యయనం పట్ల తగు శ్రద్ధచూపలేకపోతున్నారని వివరించారు. ప్రస్తుత సంవత్సరానికి సెక్రటరీ అధ్యక్షులుగా శ్రీ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ డి. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ప్రభాకర్‌రావు, ట్రెజరరుగా శ్రీ డి.పి. రంగారావు, కార్యనిర్వాహక సభ్యులుగా శ్రీ సి. ఆదిరెడ్డి, శ్రీ సి. హనుమంతరావు, శ్రీ పి. సుబ్బారావు, శ్రీ బి. ఎల్లారెడ్డి ఎన్నికయ్యారు.

—....

## పశువుల ఊపిరితిత్తుల్లో పురుగులు ప్రవేశించే వ్యాధి

పొగతో చికిత్సకు ప్రయత్నాలు

మాస్కో, అక్టోబరు 25

"ఇటీవలివరకూ వ్యవసాయ జంతువులకు ఊపిరితిత్తుల్లో పురుగులు ప్రవేశించేవ్యాధికి అయోడిన్ ద్రావణంఇంజక్షన్ యివ్వటంతో చికిత్స చేయబడుతుండేది.దురదృష్టవశాత్తుయీచికిత్సా పద్ధతి అంత సమర్థవంతంగా వుండేది కాదు. కాని యిప్పుడు ఇంజక్షన్ లేకుండానే పొగను ఉపయోగించే ఒక పద్ధతితో సమర్థవంతంగా చికిత్స చేయబడుతున్నది" అని పశువైద్య పరిశోధనా సంస్థ డైరెక్టర్ ఇవాన్ గ్లాదెంకో తెలియజేశారు.

చికిత్స చేయబడవలసిన గొర్రెలను ఒక ఆవరణలోకి తోలుతారు. కొలిమితిత్తిని పోలిన ఒక పరికరం ఒకరంధ్రం గుండా ఆవరణలోకి దూర్చబడుతుంది.

ఈ యంత్ర పరికరం జంతువులకు చికిత్స చేసే ఒకరకం పొగను ఉత్పన్నం చేస్తుంది. అయోడిన్, అల్యూమినియం పొడి ఉపయోగింపబడి యీ పొగ తయారౌతుంది.పశువైద్యుడుఒక్కడే యీ యంత్ర పరికరాన్ని చక్కగా ఉపయోగించ గలడు.

ఒక్కక్క పర్యాయం ఒక్కొక్క గంట చొప్పున యిలా పొగను పెట్టినట్లయితే వ్యాధి పూర్తిగా నయమయిపోతుంది. కాని ముందు జాగ్రత్త తీసుకోవాలనుకొన్నప్పుడు ఒక్కతడవ పొగపెడితే సరిపోతుంది. ఈ పద్ధతి చికిత్స యితర పద్ధతులకంటే చౌక.

ఈ పద్ధతిని చికిత్స జరిపిన ఇంతువులలో 75-90 శాతానికి వ్యాధి సంపూర్ణంగా నయమయింది.

—....

## పోస్టు గ్రాజ్యుయేట్ డిగ్రీహోల్డర్ల కన్వెన్షన్

హైద్రాబాదు, అక్టో 25

ఉస్మానియా విశ్వవిద్యాలయపు పోస్టుగ్రాజ్యుయేటు డిగ్రీ హోల్డర్ల కన్వెన్షన్ అక్టోబరు 26న నారాయణ గూడా కేశవ్ మెమోరియల్ బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో ఉదయము 9 గంటలకు జరుగును. పార్లమెంటు సభ్యులు డాక్టరు జి.యస్. మేల్కోటే కన్వెన్షన్‌కు అధ్యక్షత వహించెదరు. ఎం.ఎ, ఎం.ఎస్.సి, ఎం.కామ్., ఎం.ఎడ్. డిగ్రీలు పొందిన పట్టభద్రుల సమస్యలు, విశ్వవిద్యాలయపు కోర్సులు, నియమములలో నూతన మార్పుల దృష్ట్యా చర్చింపబడును.

—....

## ప్రజోపయోగకర సర్వీసు

హైద్రాబాదు, అక్టో 25

పారిశ్రామిక వివాదాలచట్టనిమిత్తమై ఆంధ్రప్రదేశ్‌లో చక్కెర పరిశ్రమను 1963 నవంబరు మొదటితేదీ నుంచి మరో ఆరునెలలపరకు ప్రజోపయోగకర సర్వీసుగా రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించింది.

## సహకారాభివృద్ధికి కార్యక్రమం

1964-65 సంవత్సరానికి రాష్ట్ర ప్రణాళికలు

న్యూఢిల్లీ, అక్టో 25

సహకార సంఘాల అభివృద్ధికార్యక్రమాలను రూపొందించటానికి ప్రణాళికా సంఘం ప్రాధాన్యం యిచ్చినందువల్ల 1964-65 లో తృతీయ ప్రణాళిక లేటాయింపులలో కనీసం నూటికి 25 వంతులైనా సహకార సంఘాల అభివృద్ధి కార్యక్రమానికి ప్రత్యేకించాలని, కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

సహకార సంఘాల అభివృద్ధికి సంబంధించినపథకాలను నిర్ణయించేముందు రాష్ట్ర ప్రభుత్వాలు, గ్రామాలలోని సహకార సంఘాలను పునర్ వ్యవస్థీకరించడం పటిష్ఠం చేయటం, మొదలైన ముఖ్యవిషయాలను దృష్టిలో ఉంచుకోవాలని ప్రభుత్వాలకు సూచించారు.

రాష్ట్రాల సహకారశాఖ మంత్రులు కిందటిమాసం జరిపిన సమావేశంలో గ్రామాలలోని సంఘాలను పునర్ వ్యవస్థీకరించి, పటిష్ఠం చేయటానికి సంబంధించిన కార్యక్రమానికి అధిక ప్రాముఖ్యమివ్వడం జరిగింది. అప్పుడు చేసిన సిఫారసుల ననుసరించి, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై, అంటే సహకార సంఘాల సభ్యత్వాన్ని పెంచటం, వాటి నాటా ధనాన్నీ, అప్పుల కార్యక్రమాలను అభివృద్ధి పరచటం, మొదలయిన వాటికి ప్రాముఖ్యమిచ్చి, తీవ్రంగా కృషి చేయవలసి వున్నది. సహకార సంఘం పనిచేసే ప్రాంతాన్ని అధికంచేయటం, చిన్నచిన్న సంఘాలను ఏకం చేయటం ద్వారా పనిచేయటానికి వీలయిన సంఘాలను యేర్పాటు చేయటం, వీటికి ప్రాముఖ్యమివ్వాల్సి వుంది. వీలయినంత తక్కువగానే కొత్త సంఘాలను యేర్పాటుచేయాలి. ప్రస్తుతం పని చేస్తున్న సంఘాలను అభివృద్ధిపరచినప్పటికీ ఆ ప్రాంతాని కంతకూ పూర్తిగా సేవ చేయటానికి వీలుగాకుండావున్న ప్రాంతాలలోనే ఈ కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలి. సేవా సహకార సంఘాలు వీలయినన్ని యెక్కువ సేవా విధులను నిర్వహించేట్లు చూడాలని గూడా రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

సహకార మార్కెటింగ్ కార్యకలాపాలనూ, ప్రాసెసింగ్ కార్యకలాపాలనూ అధికం చేయటానికి గూడా తీవ్రంగా కృషిజరగాలి. వినియోగదారుల సహకార సంఘాల ఏర్పాటు, గోదాములనిర్మాణం, సభ్యులకువిద్య శిక్షణ మొదలయిన వాటికి సంబంధించిన కార్యక్రమాలను పటిష్ఠం చేసే విషయంలో గూడా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

## 'రాధాకృష్ణ భవన్'

విరాళాలకయి ప్రభుత్వోపాధ్యాయసంఘ ప్రతినిధుల విజ్ఞప్తి

మహబూబునగరము, అక్టో 25

మహబూబునగరము జిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ జానకిరాం, కలెక్టరు శ్రీ దస్తగిర్ ఖురేషిని యిటీవల కలిసికొని "రాధాకృష్ణ విజ్ఞాన భవన్" పేరుతో మహబూబునగరములో శంకుస్థాపన చేయబడ్డ ఉపాధ్యాయ సంక్షేమ గృహ నిర్మాణానికి తగు విరాళానికయి విజ్ఞప్తి చేయగా కలెక్టరు తగుచర్య తీసికొనగలమని హామీయిచ్చారు. ఎన్. జి. ఓ. భవనంకు కలెక్టరిచ్చిన విరాళాన్ని పురస్కరించుకొని యీ విజ్ఞాపన చేయబడింది. మున్ముందు ఎన్. జి. ఓ. లకు గ్రాంట్లు ఇచ్చేటప్పుడు ఉపాధ్యాయులకు కూడ సహాయమొసరింపవలెనని శ్రీ జానకిరాం అభ్యర్థన చేశారు. విజ్ఞానభవన్ సహాయార్థము జిల్లా పరిషత్ చెయిర్మన్‌కు కూడ శ్రీ జానకిరాం అభ్యర్థన పంపారు.

—

## పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాదు, అక్టో 25

నెల్లూరుజిల్లా ఉదయగిరితాలూకాలోని కంపసముద్రం పంచాయతీ అధ్యక్ష పదవినుంచి శ్రీ పుత్తం సీతారామిరెడ్డిని 1963 అక్టోబరు 25 వ తేదీనుంచి తొలగించడానికి కావలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వు చేశారు.

—

## అజాగ్రత్తతో కూడిన ప్రసంగాలపై డాక్యుమెంటరీ చిత్రము

బొంబాయి, అక్టోబరు 25

"అజాగ్రత్తతోకూడిన ప్రసంగాలు" అన్న శీర్షికతో ఫిల్ము విభాగంవారు తయారు చేసిన డాక్యుమెంటరీ చిత్రం అక్టోబరు 25న దేశమంతటా విడుదల అవుతుంది.

అజాగ్రత్తగా బాధ్యతారహితంగా ప్రసంగించటము మూలముగా దేశరక్షణకు ఏ విధముగా ప్రమాదము కలిగేదీ వివరిస్తూ ప్రజలలో రక్షణభావాన్ని పెంపొందించటమే ఈ చిత్రం లక్ష్యం.

## వీవర్స్ కాంగ్రెసు ఏర్పాటుపై శీఘ్రగడకోటయ్యవిమర్శ

విజయవాడ, అక్టో 25

ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసును నెలకొల్పుటకు శ్రీ కొండాలక్ష్మణ్ చర్యలు తీసుకొంటున్నట్టు పత్రికలలో వచ్చిన వార్తపై వ్యాఖ్యానిస్తూ, ఆంధ్ర చేనేత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఇలా తెలియజేశారు.

"గత 20,25 సంవత్సరాలనుండి ఆంధ్ర హైదరాబాదు (తెలంగాణా) చేనేత కాంగ్రెసు సంస్థలు పనిచేస్తున్నాయి. హైదరాబాదు చేనేత కాంగ్రెసుకు చాలకాలం శ్రీకొండాలక్ష్మణ్ అధ్యక్షులు ప్రస్తుతం హైదరాబాదు చేనేత కోఆపరేటివ్ స్పిన్నింగు మిల్లుకు ఉపాధ్యక్షులుగావున్న శ్రీ శంకరయ్యగారు, తెలంగాణా చేనేత కాంగ్రెసుకు యీనాడు అధ్యక్షులు వెలిచగలదని నమ్ముతున్నాను."

## లైసెన్సులేని ఆయుధాల పట్టుపడి

హైదరాబాదు, అక్టో 25

చార్‌మినారు వద్దగల గులాబ్ సింగు బాల్లీ ప్రాంతమందు మహమ్మద్ యూసుఫ్ అనువాతని ఇంట లైసెన్సులేని ఆయుధాలు అవగా 4 ఎస్ బి ఎమ్ ఎల్ తుపాకులు 212 లోడు బారల్స్ మరియు 808 రైఫిల్ భాగం ఒకటి పట్టుబడినవి. పోలీసులు మహమ్మద్ యూసుఫ్‌ను అరెస్టు చేశారు.

—

గావున్నారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసును రూపొందించడానికి ఆంధ్ర తెలంగాణా చేనేత కాంగ్రెసు కార్యవర్గములు అధికారం కలిగి వుండగా, ఇప్పుడు శ్రీకొండాలక్ష్మణ్ చేనేత కాంగ్రెసు సంస్థను నెలకొల్పుటకు ప్రయత్నించడం క్రమశిక్షణకు విరుద్ధము అయినాయీసమస్యను తెలంగాణా చేనేత కాంగ్రెసువెన్వెంటనే పరిష్కరించగలదని నమ్ముతున్నాను."


## హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

1963 అక్టోబరు 25

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 88 (డి) సెక్షనుప్రకారం స్థాయీ సంఘానికి చెందిన 12 మంది సభ్యులు ఇతర కౌన్సిలర్లు 17 గురు అందజేసిన రెండు రిక్విజిషన్ల ననుసరించి కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ప్రత్యేకంగా 1963 నవంబరు 4 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ దిగువ అంశాల పరిశీలనకై కార్పొరేషన్ హాలులో ఏర్పాటు చేయబడింది:

1. స్థాయీ సంఘ సభ్యులు 12 మంది నుండి రిక్విజిషన్.
2. 17 గురు కౌన్సిలర్ల నుండి రిక్విజిషన్.

హిజ్ వర్షిప్ మేయర్ ఉత్తర్వున

(హరిశంకర్)

ఇన్‌ఛార్జి కార్యదర్శి.

## హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

1963 అక్టోబరు 25

వాయిదాపడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం 1963 అక్టోబరు 29 వ తేదీ మంగళవారం సాయంత్రం 3 గంటలకు దారుష్షఫాలోని కార్పొరేషన్ హాలులో ఈ దిగువ అంశాలు పరిశీలించడానికై జరుగును:

22-8-1963 నాటి 1వ నంబరు అజెండాలో 20 నుండి 51 వరకు, 53 నుండి 55 వరకు, 57 నుండి 60 వరకుగల అంశాలు.

27-8-1963 నాటి 2వ నంబరు అజెండాలో 62, 68 అంశాలు.

(హరిశంకర్)

ఇన్‌ఛార్జి కార్యదర్శి.

## ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ బోర్డు

## ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ 1956 వ సంవత్సరపు చట్టములోని 25 వ సెక్షను ప్రకారము సాంవత్సరిక గృహ నిర్మాణ కార్యక్రమము 1964-65 వ సంవత్సరమునకుగాను నిర్ణయింపబడి క్రింద ప్రకటించడమైనది.

వీటి విషయములో ఎవరైనను ఎలాటి సలహాలుగాని అభ్యంతరములుగాని తెలుపుకోవలసిన యెడల ఈ ప్రచురణకు మూడువారములలోగా తెలుపవలెను. వాటిని బోర్డు వారు పరిశీలించి గృహ నిర్మాణ కార్యక్రమములను ప్రభుత్వమునకు పంపే ముందు అవసరమైన యెడల సవరణలుచేసి ప్రభుత్వమునకు పంపుదురు.

శ్రీ యమ్. యమ్. బేగ్

అధ్యక్షుడు

### 1964-65 వ సంవత్సరపు గృహ నిర్మాణ పథకముల కార్యక్రమము

| ఇండ్ల పథకము అమలుపర్చబడు స్థలము అనగా నగర పాలక సంఘము పురపాలక సంఘము పంచాయతి లేక రెవిన్యూ గ్రామము పేరు. | పథకము యొక్క వివరములు | అంచనా వ్యయము | ఆ పథకమునకు ఆర్థిక వసతి సమకూర్చు విధము | రిమార్కులు |
|---|---|---|---|---|
| | I. మధ్య ఆదాయ వర్గపువారి గృహనిర్మాణ పథకము | | | |
| హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాలు | 1) ఆసఫ్‌నగరములో 96 ఇండ్ల నిర్మాణము | 28,80,000-00 | భీమా కంపెనీ యిచ్చు | |
| | 2) బహద్దుర్ పూరలో 8 ,, ,, | 75,000-00 | ఋణములతో కట్టబడు | |
| | 3) బహేలూల్ ఖాన్‌గూడలో 22 ,, ,, | 6,60,000-00 | పథకము | |
| | II. తక్కువ ఆదాయ వర్గపువారి గృహనిర్మాణ పథకం | | | |
| | 1) అమీర్‌పేటలో 10 ఇండ్ల నిర్మాణము | 1,20,000-00 | 80 శాతం కేంద్ర ప్రభు | |
| | 2 బహద్దుర్‌పూరలో 40 ,, ,, | 4,80,000-00 | త్వమిచ్చు ఋణము. | |
| | 3) ముత్తెషాదర్గలో 112 ప్లాట్ల ,, | 8,40,000-00 | 20శాతం రాష్ట్రప్రభుత్వ మిచ్చు ఋణము. | |
| | III. తక్కువ ఖరీదు గల ఇండ్ల పథకము | | | |
| | 1) దూల్‌రాయ్‌బాగ్ (ఉప్పుగూడ స్టేషన్) వద్ద 92 ఇండ్ల నిర్మాణము | 4,28,000-00 | భీమా కంపెని యిచ్చు | |
| | 2) సైదాబాద్‌లో 117 ,, ,, | 5,44,000-00 | ఋణము ద్వారా | |
| | 3) పురానీ ఈద్గలో 750 ,, ,, | 34,87,000-00 | | |
| | IV. మురికివాడల నిర్మూలన పథకము | | | |
| | 1) ముత్తెషా దర్గావద్ద 152 ఇండ్ల నిర్మాణము | 8,51,000-00 | 37½ శాతము కేంద్ర ప్రభుత్వ ధన సహాయం 37½ శాతము కేంద్ర ప్రభుత్వ ఋణము. 25 శాతం రాష్ట్రప్రభుత్వపు ధనసహాయం. | |
| | V. భూసేకరణ పథకములు | | | |
| | 1) కూకట్‌పల్లివద్ద భూ సేకరణ మరియు వాటి అభివృద్ధి పథకము | 36,50,000-00 | రాష్ట్రప్రభుత్వ మిచ్చు ఋణము. | |
| | VI. ఇతర గృహ నిర్మాణ పథకములు | | | |
| | 1) ముకరంజాహీ రోడ్డువద్ద అంతస్థుల భవనముల నిర్మాణము. | 30,00,000-00 | ,, ,, | |

శ్రీ యమ్. యమ్. బేగ్

అధ్యక్షుడు



4 వ సంయుక్తవారం!

అంజలి- సికింద్రాబాద్

ఆటలు : 10-30, 2-30, 6-15, 9-30.

బసంత్- హైదరాబాద్

ఆటలు : 2-30, 6-15, 9-30.



రాజ్యంపిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

దసరాకు ప్రత్యేక ఉదయపు ఆటలు :

అంజలి : నేడు, రేపు, సోమవారం

బసంత్ : రేపు, సోమవారం

—నవయుగ విడుదల.



దసరాకు గొప్ప ఆకర్షణ

అత్యద్భుత ప్రణయ ఘట్టముల తిలకించుటకు వేలాది ప్రేక్షకులకు మహత్తరావకాశం

విఠల్ ప్రొడక్షన్స్

మదనకామ రాజు కథ

(తెలుగు)

తా: కాంతారావు, రాజనాల, హర్‌నాథరాజు, సత్యనారాయణ అనూరాధ, మీనాకుమారి, రాజశ్రీ, జయంతి.

దర్శకత్వం: విఠలాచారి.

సంగీతం: రాజన్ అండ్ నాగేందర్.

మనోహర్- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

— పూర్ణా పిక్చర్స్ విడుదల.


Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderaba A,P.